Vol. X
No. 3

20th July, 1976
(Tuesday)
29 Ashadh 1898 S. E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT

CONTENTS

	PAGES
Oral Answers to Questions. ..	123
Short Notice Questions and Answers. ..	146
Written Answers to Quest ons (Starred) ..	150
Business of the House ..	150
Matter under Rule 329:	
re : Breach to the Power Canal at Lower Sileru. ..	150
Condolence Motion :	
re : Demise of Sri Maganti Ramaiah, former M. L. A. ..	154
Calling attention to matters of urgent public importance:	
re : Loss sustained by the Ayacutdars under Pocharam Project on account of non-supply of water. ..	155
Papers laid on the Table:	
1. Notification issued under G.O.Ms. No. 84, Transport R and B (Tr. I) Dept. dated 24-2-76. ..	160
2. Notification issued under G.O Ms.No. 85, Transport R and B (Tr. I) Dept. dated 24-2-1976. ..	160
3. Amendment to the A. P. Foreign Liquor and Indian Liquor Rules, 1970. ..	160
Government Bills:	
1. The A.P. University Acts (Amendment) Bill. 1976 (Introduced) ..	161
2. The A.P. Gram Panchayats (Amendment) Bill, 1975. (as reported by the J.S.C.) ..	161
3. The A.P. Panchayat Samithis and Zil'a Parishads (Amendment) Bill, 1975 (as reported by the J.S.C.) ..	161

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD
1976

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS :

Speaker :	Sri R. Dasaratharama Reddy
Deputy Speaker :	Sri Syed Rahmat Ali
Panel of Chairman :	
	1. Smt. T. E. S. Ananda Bai
	2. Sri Gamago
	3. Sri Y. Venkata Rao
	4. Sri N. Venkata Ratnam
	5. Sri M. Nagi Reddy
	6. Dr. B. Kalavathi
Secretary:	Sri G. Ramachandra Naidu
Deputy Secretaries:	1. Sri E. Sadasiva Reddy
	2. Sri D. L. Narasimham
Assistant Secretaries :	
	1. Sri M. Ramanadha Sastry
	2. Sri S. Purnananda Sastry
	3. Sri K. Satyanaryana Rao
	4. Sri. R. N. Sarma
	5. Sri K. Kutumba Rao
	6. Sri Md. Ghouse Khan
Chief Reporter :	Sri Habeeb Abdur Rahman

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Third day of the Seventh Session of the
Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 20th July, 1976

The House met at Half Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

Re:—Question No. 31.

Mr. Speaker.—Since Mr. N. Venkataratnam, the Member who gave the question No. 31, is absent, I shall go to the next question.

(Answer to Question No. 31 printed as written answer, after S. N. Qs.)

MISSING OF KONDA THIRUPALAIAH OF KURNOOL

32—

*7735-(z)Q.—Sri P. Rahman Khan (Kurnool) :—Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that a prominent, rich businessman of Kurnool (Gandhinagar) by name Sri Konda Thirupalaiah, has suddenly disappeared four months back and his wherea/bouts are not known till now;

(b) if so, whether it was a case of murder; and

(c) if so, the action taken or proposed to be taken by the Government?

The Chief Minister (Sri J. Vengal Rao):—(a) Yes. Sir.

(b) and (c) : A case in Cr. No. 613/75 u/s man missing ha been registered in Kurnool I Town Police Station and it is unde r

* An asterisk before the the name indicates confirmation by the Member.

investigation. Whether it could be a case of murder is yet to be established. The case has been entrusted to Crime Branch, C.I.D., for investigation and the enquiries are continuing.

* Sri P. Rahman Khan:—Sir, it is a very interesting and peculiar case. Interesting in the sense that the man suddenly disappeared on 1.10.1975 at about 11.00 p.m. in the night when he was returning from his usual business. He used to carry a bag with all the pro-notes, etc. The case is a peculiar one in the sence that till now i.e. after the lapse of 10 months, the police has not been able to trace out the person.

I think the police has miserably failed in this case. Even after 10 months time, they could not get the truth about this disappearance. He is a rich and influential man having Rs. 50 lakhs He was trading in rice business Many influential and various types of people were heavily indebted to him. There is no safety for property and persons in these days. So, I request the Chief Minister to go thoroughly into the matter and entrust this work to the Special Branch Police or C.B., CID so as to create confidence in the public.

శ్రీ జె. వెంగళరావు:—వారు చెప్పిన మాట నిజమే. ఆయన 1-10-75 న మిస్ అయ్యాడు. ఆయన ధనవంతుడు, వ్యాపారస్థుడు. డబ్బు అంతా అక్కడే వుంది. మిల్లులో ధాన్యం వుంది. బంగారం వుంది, అవి ఎక్కడకూ పోలేదు. ఆయన వెళ్లినప్పుడు మాత్రం ఆయన దగ్గర 7 8 వేల క్యాష్ వున్నట్లు ఇన్ఫర్మేషన్ వుంది. ఆయన రాత్రి పది గంటలకు రిక్షాలో వెళ్లాడట ఎక్కడకు వెళ్లాడో తెలియదు. ఆయన భార్య లోకల్ పోలీసులు సరిగా విచారించడం లేదని నా దగ్గరకు వచ్చి పిటిషన్ ఇస్తే నేను సి.బి. సి ఐ.డి.కి. ఎన్ట్రస్ట్ చేశాను. ఇంతవరకూ క్లూ దొరకలేదు.

శ్రీ పి. వెంకట్రామిరెడ్డి (గద్వాల) :— అయన భార్యే చంపించిందనే వార్త ఒకటి వుంది. ఆవిడకు గద్వాల్‌తో కొంత సంబంధం వున్నట్లు తెలుస్తున్నది. ఆ ఇన్ఫర్మేషన్ వున్నదా?

శ్రీ జె. వెంగళరావు — అటువంటి సమాచారం పుల్లారెడ్డిగారు పోలీసులకు ఇస్తే ఆ బేస్ మీద విచారిస్తారు.

Remodelling of Main Canal and Distributories Under Nizam Sagar Project

33—

* 8166 Q.—Sri M. Narayana Reddy (Bodhan):—Will the Chief Minister be pleased to state:

(a) whether the attention of the Government has been drawn to the observations and recommendations made by the Estimates Committee of the A.P. Legislature during 1974-75 with regard to defective,

haphazard and irregular works connected with the remodelling of main canal and distributories under Nizam Sagar Project;

(b) if so, whether any enquiry has been held to identify these works and persons responsible for the same;

(c) whether any action has been taken to provide funds for carrying out fresh repairs and remodelling of these distributories and main canal as recommended by the Estimates Committee; and

(d) if so, the details thereof?

The Minister for Medium Irrigation (Sri V. Krishnamurty Naidu):—

(a) The attention of the Government has been drawn to the Sixth Report of the Estimates Committee (1974-75) about the Nizamsagar Project, in which the Committee has opined that investigation should be made into complaints about the defective nature of works connected with the Nizamsagar main canal and distributaries.

(b) The inadequacies pointed out in the Estimates Committee's report have been identified. The report of the Director, Andhra Pradesh Engineering Research Laboratories, has been prepared. The matter is under examination in regard to identifying the persons responsible.

(c) & (d) Yes, Sir. An amount of Rs. 28.00 lakhs has been provided for this purpose in the current year (1976-77). This amount of Rs. 28.00 lakhs is for remodelling the main canal and distributaries.

Sri M. Narayana Reddy:- What about the quality of the works? There are complaints about the defective nature of works connected with the Nizamsagar main canal and distributaries.

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు:— మార్టర్ ఉపయోగించే దానిలో లోపం వున్నట్లు తెలియడంలేదు. ఇది రీపెర్చి డిపార్టుమెంటుకు పంపటం జరిగింది. అక్కడ నుండి రిపోర్టు వచ్చింది. It is under examination of the Chief Engineer.

Sri M. Narayana Reddy:—The C.E. himself was with the Estimates Committee when it went round the Canals to see whether certain works had been done or not. There is no question of examination of the Chief Engineer. The Estimates Committee specifically recommended that certain works have not taken place in many places and lakhs of rupees were spent. Therefore, the Committee recommended for the enquiry into the matter and to fix up the responsibility on the officers concerned who have committed this kind of fraud.

Sri V. Krishnamurthy Naidu:—As far as the point of 'defective work' is concerned, we have already agreed. చీఫ్ ఇంజనీర్ రిపోర్టు వచ్చింది. We will think of appointing a Committee for enquiry.

Sri M. Narayana Reddy:—Whether any amount has been provided for the works, so that remodelling of the main canal and distributaries could be taken up along with other works?

Sri V. Krishnamurthy Naidu:—Rs. 28.00 lakhs are provided for remodelling the main canal and distributaries.

Sri M. Narayana Reddy:—Whether any assessment has been made in terms of value or volume of the works to be done and if so what is the amount that would be ear-marked for such works?

8-40 a.m. (శ్రీ) వి. కృష్ణమూర్తినాయుడు:—దానికి దీనికి సంబంధం లేదు. డిఫెక్ట్‌కు రెస్పాన్సిబిలిటి ఫిక్స్ చేయడం, విచారణ చేయడం జరుగుతుంది. ఇప్పుడు రిమోడల్ చేయడానికి 28 లక్షలు ప్రొవైడ్ చేసి ఖర్చు పెట్టుట జరుగుతున్నది.

Sri A. Sriramulu (Eluru) :— There are two aspects in this Question. The Minister is admitting that there is defective execution of the works. But the Estimates Committee is of the view that certain items of the works were not executed at all. Whether any responsibility has been fixed against the concerned? Another point is what steps have been taken by the Government on the recommendation of the Estimates Committee?

(శ్రీ) వి. కృష్ణమూర్తినాయుడు:—ఎస్టిమేట్స్ కమిటి రిపోర్టును అంగీకరిస్తూ గవర్నమెంట్ విచారణ చేయడానికి అంగీకరించింది. ఏ ఏ డిఫెక్ట్స్ వున్నాయో విచారించటానికి రీసెర్చి డిపార్టుమెంటుకు పంపాము. అది వచ్చిన తరువాత, the Government will examine the matter.

Sri C. V. K. Rao (Kakinada) :—When the Estimates Committee has made a recommendation, is it not binding on the Government to go into the entire observation? What more delaying tactics are going to be adopted by the Government?

(శ్రీ) వి. కృష్ణమూర్తినాయుడు:—డిలేయింగ్ టాక్టిస్ ఏమి లేదు. ఎస్టిమేట్స్ కమిటీ రిపోర్టు ప్రభుత్వం అంగీకరిస్తుందని చెప్పాను.

The Government has not denied the recommendations made by the Estimates Committee.

Sri A. Sriramulu :—What about the fixing up of responsibility for defective execution of the works?

Sri V. Krishnamurthy Naidu :—We have yet to do it. We will take up the case.

(శ్రీ) వి. (శ్రీ) కృష్ణ:—కమిటి రికమెండ్ చేసిన తరువాత యాక్షన్ తీసుకోవడంలో ఆలస్యం కావడం వల్ల చాలా నష్టాలు వస్తున్నాయి. ఎస్టిమేట్స్ కమిటి

74-75లో ఇచ్చిన రికమెండేషన్‌పై ఇప్పటి వరకూ రెస్పాన్సిబిలిటి ఫిక్స్ కాకపోవడానికి, ఇంత కాలం తీసుకోవడానికి కారణం ఏమిటి?

(శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు:—నేను నిన్ననే వచ్చాను. విచారణ చేసి ఆ విషయం తెలియచేస్తాను. I cannot give answer off hand.

Sri A. Sreeramulu:—The question may be postponed.

Mr. Speaker:—Yes.

(శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—ఎస్టిమేట్స్ కమిటి రిపోర్టు వచ్చి ఎంత కాలం అయింది?

Sri V. Krishnamurthy Naidu :—I do not have the date when it has been received.

Smt. J. Eshwari Bai (Yellareddy) :—I am requesting the Chair to postpone the question.

Mr. Speaaer :—The question is postponed.

Re: Question Nos. 34 & 35

Mr. Speaker :—Question No. 34 Mr. Kondappa Naidu has to put the Question. Since he is absent, I shall go to the next Question.

Sri C.V.K. Rao :—I will put the question, Sir.

Mr. Speaker ;—I do not allow, since the member is absent.

Sri C,V.K. Rao ;—Any Member can put the question. Please permit me.

(శ్రీ జె. వెంగళరావు:—ఈరోజు మొట్ట ప్రశ్న వెంకటరత్నం గారిది. వారు సమయానికి రాలేదు. మేము కష్టపడి చదువుకువస్తాము. ప్రశ్న వేసే సమయానికి సభ్యులు వుండకపోతే మేము ఏమి చేయాలి?

(శ్రీ సి.వి.కె. రావు:—ప్రశ్న అడిగిన మెంబర్ ఆ సమయానికి హౌస్‌లో లేకపోతే మీసా ఉపయోగించండి. (నవ్వు)

(శ్రీ ఎన్. వెంకటరత్నం:—ముఖ్యమంత్రిగారు కష్టపడి చదువుకొని వచ్చారు. నేను రావడం ఆలస్యం అయినందుకు క్షమించండి. ఇప్పుడైనా నా ప్రశ్నను ఎలా చేయండి.

Mr. Speaker ;—I will consider it if the time permits. Now, I shall go to the next question No. 35. Since Mr. K. Subba Rao, the Member who put the question is also absent. I am going to the next question No. 36.

(శ్రీ వంకా సత్యవారాయణ (వెనుగొండ):—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. అధ్యక్షా, తమకు తెలియనిది కాదు. తమరు సభ్యులుగా వున్నప్పుడు

కాని, అంతకుముందు కాని హౌస్‌లో సభ్యుడు ప్రశ్న వేసి సభకుహాజరుకానప్పుడు ఇతర సభ్యుడు నిలబడి నేను ప్రశ్నఅడుగుతున్నాను అని చెప్పవచ్చు. దాని మీద ప్రశ్నలు ఎలాచేసిన సందర్భాలు వున్నాయి. అటువంటి కన్వెన్షన్ వుంది. ఆ ప్రకారమే మీరు కూడా ఏలా చేయాలని కోరుతున్నాను.

Mr. Speaker ;—It is true that there was a convention in this House and it was not being regularly used by all the Members. Another point is that the Rules Committee went into the matter once again and gave the discretionary power to the Speaker in regard to allowing other members to put the question.

శ్రీ వంకా సత్యనారాయణ :—మీరు డిస్క్రిషనరి పవరు ఉపయోగించవచ్చు. రూల్స్ మార్చవచ్చు.

శ్రీ జె. వెంగళరావు :—మేము సమాధానం చెప్పకపోతే సభ్యులు పూరు కోరుకదా. వారుకూడా సమయానికి వచ్చే అలవాటు చేసుకోవాలి.

Smt. J. Eswari Bai ;—When I was not in the Station in the last Session, my questions were discussed here. So, if the Member is not here, there is a procedure to allow other members to put the questions.

Mr, Speaker :—That was the procedure, I agree. On tha matter, once again the Rules Committee considered the issue and made a new Rule,

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) :—ఈ ఇస్యూ తమ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఒక మెంబర్ ఒక ప్రశ్న వేసిన తరువాత మరొక సభ్యుడు అదే ప్రశ్నను పంపినప్పుడు ఇట్ ఈజ్ అల్ రెడీ ఎడ్మిటెడ్ అని డిస్ ఎలా చేస్తున్నారు. ప్రశ్న అడిగినసభ్యుడు వాంచెన్‌గా సభకు రాకండా ప్రశ్న రాకుండా చేయ వచ్చు. అందువల్ల డిటెక్ట్ చేయబడిన మెంబర్‌కు అవకాశం లేకుండా పోతుంది, కనుక అవసరమైతే రూల్స్ మార్చిఅయినా ఆటువంటి ప్రొవిజన్ కలిగించాలి. ఎవరయినాసరే ప్రశ్న అడగటానికి అవకాశం కల్పించాలి.

Mr. Speaker :—I am sorry, I cannot help. There are Rules framed for which you are also a party.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఒక సభ్యుడు ప్రశ్నపంపిన తరువాత అది ఎడ్మిట్ అవుతుంది. తరువాత అదే ప్రశ్నను ఇంకో సభ్యుడు పంపినప్పుడు డిస్ ఎలా అవుతుంది. ఎడ్మిట్ అయిన ప్రశ్నను పంపిన మెంబర్ హౌస్‌కు రాకపోతే ఆ ప్రశ్న రావటానికి అవకాశం లేకుండా పోతున్నది? ఆ సభ్యుడు ఆ ప్రశ్న రాకుండా చేయడానికి వాంచెన్‌గా చేయవచ్చు. అటువంటప్పుడు అదే ప్రశ్నను పంపి డిస్ ఎలా కాబడిన సందర్భంలో ఆ ప్రశ్నను పంపిన సభ్యునకుకూడా అవకాశంలేకుండా పోతున్నది కనుక తమరు ప్రశ్నను ఎవరయినా అడగడానికి పర్మిట్ చేయాలి.

Mr. Speaker :—I will read the relevant rule here.. "Rule No. 49 If on a question being called it is not put or the member in whose

name it stands is absent, the Speaker, at the request of any member, may at any time before the House enters upon the other business direct that the answer to it be given."

This is the rule position. I have entered into the next question too. Now, Sri J. Chokka Rao to answer.

(Answers to Qns 34 and 35 Printed as Written Answers, after S. N Qs.

Opening of a Technical Cell for the Co-operative Sugar Industry

36—

*7962 Q.—Sri U. A. Suryanarayana Raju (Jami) :— Will the Minister for Agriculture be pleased to state :

(a) whether it is a fact that the State Government have decided to open a technical cell for the co-operative sugar Industry, under control of Director of Sugars to improve the working of the Co-operative Sugar Factories and to help the cane growers; and

(b) if so, will the Government think of bringing the private Sugar Factories also under the said cell and take advantage of high and latest technical advise and avert national wastage and losses?

The Minister for Agriculture (Sri J. Chokka Rao) :—(a) Yes Sir.

(b) The suggestion will be examined by the Government later after gaining experience on the working of the technical cell for the Co-operative Sugar Sector.

ఎ :—అవును

బి :—సహకార రంగంలో చెక్కర మిల్లులకు సంబంధించి ఈ సాంకేతిక విభాగం ఎలా పని చేస్తున్నదో కొంత అనుభవం వచ్చిన తరువాత ప్రభుత్వం ఈ సూచనను పరిశీలిస్తుంది.

(శ్రీ పి. శ్రీరామమూర్తి :—దీనిని కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలతో పాటు ప్రైవేటు ఫాక్టరీలలో కూడా ఎందుకు వర్తింపచేయకూడదు ?

(శ్రీ జె. చొక్కారావు :—ఈ సిబ్బంది ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ ఫెడరేషన్ ఆధీనంలో వున్న ఫ్యాక్టరీలలోనే పని కావసాగిస్తున్నది. ప్రస్తుతం ప్రైవేటు ఫ్యాక్టరీలతో సంబంధం లేదు. దానికి వస్తున్న డబ్బు నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుండి సబ్సిడీ రూపంలో వస్తున్నది కనుక ప్రస్తుతం ప్రైవేటు ఫ్యాక్టరీలకు దీనికి సంబంధం లేదు.

(శ్రీ యం. నారాయణ రెడ్డి :—డైరెక్టర్ ఆఫ్ షుగర్‌కు అన్ని ఫ్యాక్టరీల మీద జ్యూరిసిక్షన్ వుండాలనే డిమాండ్ కేన్ గ్రోయర్స్ నుండి వుంది. మద్రాసు, ఇతర రాష్ట్రాలలో మాదిరి డైరెక్టర్ ఆఫ్ షుగర్ జ్యూరిస్డిక్షన్ క్రింద మొత్తం అన్ని షుగర్ ఫాక్టరీలను వుంచటానికి వున్న ఇబ్బంది ఏమిటి ? ముఖ్యంగా కొచ్చిలి.

శీకాకుళం ఫ్యాక్టరీలు చాలా అధ్వాన్న పరిస్థితిలో వున్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకునే ఈ ప్రశ్న అడగడం జరిగింది. కమీసం ఈ రెండు ఫాక్టరీల విషయంలో నైనా తక్షణం ఆపనులు జరిపి అక్కడి రైతులకు గిట్టుబాటు ధర వచ్చేటట్లు, మొత్తం కేన్ క్రష్ అయ్యేట్లు చూస్తారా ?

8-50 a. m

(శ్రీ జె. చొక్కారావు :—గౌరవసభ్యులు అడిగిన ఈ ప్రశ్నకు సంబంధం లేకపోయినా జనరల్ పాలసీకి సంబంధించినటువంటి మాట అడుగుతున్నారు. అగ్రికల్చర్ డైరక్టర్‌గారికి కేన్ కమీషనర్ చేసే అధికారులు ఇవ్వలేదు. రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని, మన రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అన్నీ పరిశీలించిన తరువాత ఈ నిర్ణయం తీసుకున్నాము.

(శ్రీ వంకా సత్యనారాయణ :—రైతులయొక్క అభివృద్ధి దృష్ట్యా ఈ పని చేసామని మంత్రిగారు చెబుతున్నారు. ప్రయివేటు ఫాక్టరీలమీద, కోఆపరేటివ్ ఫ్యాక్టరీలమీద రాష్ట్ర ప్రభుత్వానికి డైరక్టు కంట్రోల్ ఉన్నప్పుడు ఫ్యాక్టరీలలో దిగుబడిన హనప్ చేయడానికి వీలులేకుండా చేసుకోవచ్చు దానివల్ల రైతులకు, ప్రభుత్వానికి లాభం ఏర్పడుతుంది అటువంటప్పుడు గవర్నమెంటు ఒక డెసిషను తీసుకొని చేయాలి కాబట్టి ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచన చేస్తుందా ?

(శ్రీ జె. చొక్కారావు:—ప్రయివేటు ఫ్యాక్టరీలవారు తప్పుడు రికవరీలు చూపిస్తే కేన్ కమిషనర్‌గారు యాక్షను తీసుకొనడానికి అధికారం ఉంది. అటువంటి కంప్లయింటు వస్తే వారు వర్క్ తీసుకుంటారు.

(శ్రీ వంకా సత్యనారాయణ :—రైతులు కంప్లయింట్సు చేస్తే వారు ఎంక్వయిరి చేయడం, ఈలోగా ఇంకొక సీజనురావడం, తరువాత వారు సుగర కేన్ తోలకపోవడం జరుగుతుంది. అందుచేత గవర్నమెంటుకు ఆ అవకాశం ఉన్నప్పుడు ఈ పని ఎందుకు చేయదు :

(శ్రీ జె. చొక్కారావు :—కేన్ కమీషనర్‌గారు వారి బాధ్యతను వారు నిర్వహిస్తారు. రైతులు తెలపకపోయినా వారు చేయవలసిన బాధ్యతవారు చేస్తారు.

(శ్రీ ఎ హనుమంతరావు : — టెక్నికల్ విభాగానికి, కేన్ కమీషనర్‌గారికి ఏమీ సంబంధం లేదు. అటువంటప్పుడు వారు ఏవిధంగా పరిశీలించి దిగుబడిని హనప్ చేయకుండా చేస్తారో చెప్పగలరా ?

(శ్రీ జె. చొక్కారావు :—ఈ ప్రశ్నకు, కేన్ కమీషనర్‌కు సంబంధం లేదు అయినా గౌరవ సభ్యులు అడిగారని సమాధానం చెప్పాను.

Fixing of Uniform Staffing Pattern for all Co-operative Sugar Factories in the State

37—

*7965 Q.—Sri U. A. Suryanarayana Raju :—Will the Minister for Agriculture be pleased to state :

(a) whether the Government propose to fix uniform Staffing pattern for all the co-operative Sugar Factories in the State according to their crushing capacity and to implement the same; and

(b) if so, the manner in which the present additional staff will be adjusted?

Sri J. Chokkarao :—

(a) At the instance of Director of Sugar, the Andhra Pradesh State Federation of Co-operative Sugar Factories Limited have finalised staffing pattern to all Co-operative Sugar Factories. The Federation, it is reported is taking steps to advise the Co-operative Sugar Factories to adopt the pattern.

(b) According to the report of the Director of Sugar, the surplus staff, if any, belonging to one Department is likely to be adjusted in another Department and the regular incumbents are not likely to be affected.

ఎ రాష్ట్రంలోని సహకార చక్కెర ఫ్యాక్టరీలన్నింటికి వాటి క్రషింగ్ సామర్థ్యాన్నిబట్టి, ఒక విధమైన సిబ్బంది నమూనాను నిర్ణయించి దానిని అమలుచేయడానికి ప్రభుత్వం యోచిస్తున్నది. డైరక్టర్ ఆఫ్ షుగర్ అందుగురు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫెడరేషన్ ఆఫ్ కోఆపరేటివ్ షుగర్ ఫాక్టరీస్ లిమిటెడ్ సహకార చక్కెర ఫాక్టరీలన్నింటికి సిబ్బంది నమూనా రూపొందించింది ఈ నమూనాను అనుసరించవలసిందిగా సహకార చక్కెర ఫ్యాక్టరీలకు సలహా ఇచ్చేందుకు ఫెడరేషను చర్యలు తీసుకొంటున్నట్లు తెలుపబడినది.

బి. ఏదైనా శాఖలో అదనపు సిబ్బంది ఉంటె వారు ఇతర శాఖలలో సర్దుబాటు కావచ్చునని, రెగ్యులర్ ఉద్యోగులకు ఇందులో నష్టం కలుగ పోవచ్చునని డైరక్టర్ ఆఫ్ షుగర్ నివేదికనుబట్టి తెలుస్తున్నది.

(శ్రీ యు.ఎ. సూర్యనారాయణరాజు:—అధ్యక్ష, ఇప్పుడున్నటువంటి ఫ్యాక్టరీలు కొన్నింటిలో యూనిఫారం పాటరవ్ కి కూడా ఎక్కువసిబ్బంది ఉన్నారు. ఇప్పుడు వచ్చేటటువంటి ఫ్యాక్టరీలలో ఎంప్లాయిమెంటునుంచి డ్రా చేయాలని ఉంది. అలాగ కాకుండా ఇప్పుడున్నటువంటి ఫ్యాక్టరీలలో అదనంగా ఉన్నటువంటి స్టాఫ్‌ను కొత్త ఫ్యాక్టరీలలో తీసుకొని వాటికి కొంత బర్డెన్ తగ్గించడానికి ప్రయత్నం చేస్తారా ?

(శ్రీ జె. చొక్కారావు :—సిబ్బంది ఉంటే ప్రొడక్షన్ కాస్ట్ పెరిగి ఇబ్బందులకు గురి అవుతున్నారు కనుక ఒక కమిటీని నియమించడం జరిగింది. ఎక్కడైనా ఎక్కువ స్టాఫ్ ఉంటే తెలపమనడం జరిగింది. గౌరవసభ్యులు చెప్పినట్లు ఎక్కడైనా అర్హులైనటువంటివారు ఉంటే కొత్త ఫ్యాక్టరీలలో నియమించడానికి ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తుంది కాని మెరిట్ ఆఫ్ కేసుమీద ఎక్కడా ఆలోచించబడదు.

శ్రీ పి. శ్రీరామమూర్తి (నాగరికటకం) :—ఇప్పుడున్నటువంటి కొన్ని ఫ్యాక్టరీలలో కెపాసిటీకి మించి సిబ్బంది ఉన్నారు. కొంతమంది టెక్నికల్ స్టాఫ్‌ను నర్దుబాటు చేయవచ్చు కాని అకౌంట్స్ మొదలైన వారిని చేయడం కాంచెము దిఫికల్టీ ఉంటుంది. కాబట్టి వారిని అలాగే రిటెయిన్ చేయకుండా ఉంచడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ జె. చొక్కారావు :—ఈ సూచన ఒక గైడ్‌లైన్ అని మాత్రం తెలుపడం జరిగింది. అక్కడ దానిని పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ సి.వి కె.రావు :—ప్రభుత్వం ఈ స్టాఫింగు పాటరన్‌ను నిర్ణయించినప్పటికి కొన్ని ఫ్యాక్టరీల మేనేజిమెంట్సు కోఆపరేటివ్ సెక్టారులోనే చాలామంది వర్కర్సును తగ్గిస్తున్నారు. ఆలాగ తగ్గించకుండా ఆగ్రికల్చర్ డిపార్టుమెంటు తగినటువంటి శ్రద్ధ తీసుకొంటుందా ?

శ్రీ జె. చొక్కారావు :— అందరికి ఇది తెలపడం జరిగింది. ఏ ఫ్యాక్టరిలో అయినా స్టాఫ్ ఎక్కువ ఉంటే వారిని అబ్జార్బు చేయాలా, అక్కరలేదా అనేది వారు లంచగొండులా, అవినీతిపరులా మొదలైనవన్నీ చూసి చేయాలి మగర్ డైరక్టరుగారు మాత్రం ఉద్యోగులకు ఇబ్బంది కలుగకుండా చేయాలని మేనేజిమెంటు వారి దృష్టికి తీసుకొని రావడం జరిగింది. మేనేజిమెంటువారు సానుభూతితో చేస్తారని మనవిచేస్తున్నాను

(Q. No, 38 not put. Answer printed as Written Answers after S.N.Qs.

Deletion of Jhetty Community from the list of Backward Classes

39—

*7734 (O) Q.—Sri Nallapareddi Sreenivasul Reddi (Gudur) :—Will the Minister for Power be pleased to state :

(a) whether it is a fact that Jhetty community has been deleted from the list of backward classes and if so, the reasons therefor;

(b) whether the Government will consider to include the jhetty community again in the list of Backward classes; and

(c) what are the communities that have been deleted from the list of backward classes?

The Minister for Power (Sri G. Raja Ram) :—

(a) (b) and (c) :—

A statement is placed on the Table of the House.

Statement

(a) Jhetty community is not included in G.O. Ms. No. 1793, Edn. dated 23-9-1970 in the list of Backward Classes as it is not socially and educationally backward. The list of Backward Classes was finalised in above Government order on the recommendations of the Backward Classes Commission.

(b) No, Sir,

(c) The following communities which were included in the earlier list issued in G.O. Ms. No. 1880, Edn. dt. 29-7-'66 are not now included in the revised list legally valid now.

1. Agamudian 2. Are Mahratta, Maharata (N.B.) 3. Bondili 4. Jhetty 5. Namdev Maharata 6. Nagaralu 7. Oruganti Reddy 8. Palavakari 9. Reddi (Jangam) 10. Varala 11. Vanniar 12. Vakkaligas or Kunchetigas Kapus 13. Valluvan 14. Balija (Setti Balija, Gajula Balija) 15. Madivala 16. Putnulkaran 17. Sourashtra 18. Kuruvanchetty 19. Chaptogora 20. Burugam alinga 21. Gajula Kapu.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—సి లో 21 కులాలను వెనుకబడిన తరగతుల జాబితానుంచి తొలగించినట్లు ఉంది, 1966లో ఇస్యూ చేసినటువంటి జి. ఓ లో వీరంతా వెనుకబడిన తరగతుల జాబితాలో చేరి ఉన్నారు. ఇప్పుడు వారు గొప్ప వారైనారా? వారికున్నటువంటి వెనకబడినతనం వెళ్లి పోయిందా? ఆ జాబితానుంచి ఎందుకు వీరిని తొలగించారు?

శ్రీ జి. రాజారాం :—1966లో తయారుచేసిన లిస్టు కాన్స్టిట్యూషనల్‌గా అనుమతించిన సూత్రం ప్రకారంగా లేదని కోర్టు కొట్టి వేయడం జరిగింది. ఆ కులాలన్ని విద్యారంగంలో కాని సాంఘికంగా కాని వెనుకబడినవారు కాదని చెప్పడం జరిగింది. ఆ తరువాత కాన్స్టిట్యూషన్‌లోని ఆర్టికల్ ప్రకారం బ్యాక్ వర్డ్ క్లాసెస్ కమిషను ఏర్పాటు చేసినప్పుడు ఈ కమిషనువారు ఈ కులాలన్నింటి యొక్క పరిస్థితులను గమనించి ఆ లిస్టునుంచి తొలగించడం జరిగింది. అంతకు ముందు 1966లో చేసిన లిస్టుకు ఏ కమీషను కూడా రిక మెండు చేయలేదు. కమిషను చేసిన సిఫార్సుల ప్రకారం వారిని తీసివేయడం జరిగింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—ఈ విషయంలో స్టేట్ గవర్నమెంటు వారు స్టాటిస్టిక్సు ఏమైనా కలెక్టు చేసారా? ఆ డెసిషనుకు ఎలాగొచ్చారు? వారిని ఆ లిస్టునుంచి తొలగించడం చిన్న విషయం కాదు కనుక పునరాలోచనచేసి నిజంగా వెనుకబడిన తరగతులవారిని ఆ జాబితాలో చేర్చేదానికి ప్రయత్నం చేస్తారా? వెంకటగిరిలో రాజాగారి సంస్థానంలో జెట్టివారు పని చేసారు. ఆ జెట్టి కులాన్ని కూడా ఆ లిస్టులో చేర్చడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ జి. రాజారాం :—ఒక కమిషనును కాన్స్టిట్యూట్ చేసిన తరువాత వారు చెప్పిన ప్రకారం ఆ లిస్టునుంచి వారిని తీసివేయడం జరిగింది. జెట్టి కమ్యూనిటీ చాలా చిన్న కమ్యూనిటీ. 1971 సెన్సెస్ ప్రకారంగా వారి జనాభా 2 వేల మంది మాత్రమే. ఈ విషయం ప్రత్యేకంగా కమిషను విచారించింది. తరువాత వీరిని వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చడానికి వీలు పడదన్నారు. వీరి ఒక్కొక్క కుటుంబం ఆదాయం సంవత్సరానికి రూ. 2,500 లకు పైన ఉండని చెప్పారు. ఇది కమిషను రిపోర్టు. తరువాత అనేక కులాలవారు ప్రభుత్వానికి రిప్రజంటేషన్లు పంపుతున్నారు. కమిషను సిఫార్సు చేసిన తరువాత ప్రభుత్వం

ఒక నిర్ణయానికి వచ్చింది. అది ఫైనాలిటీగా ఉండాలి. కొంతకాలం జరిగిన తరువాత మళ్లీ రెవ్యూ చేయవలసిన అవసరం వచ్చినప్పుడు తప్పకుండా ప్రభుత్వం ఆలోచిస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.వి.కె. రావు :-ఐ సంవత్సరాల క్రితం వెనుకబడిన కులాలను నిర్ధారణ చేసారు. ఈలోగా కొన్ని కులాలు వెనుకబడవచ్చు. అంతకుముందు కమిషను దృష్టికి సక్రమంగా రాకపోవచ్చు అది ఒక జి.ఓ. లో ఎప్పుడో నిర్ధారణ చేసము. వారు ప్రచారమునకు ఉపయోగంలేని మనుష్యులు అని మీరు అనుకొని ఉండవచ్చు ప్రతి ఐ సంవత్సరములకు ఒకసారి రెవ్యూ చేయడం అవసరమేమో పరిశీలించి వారికి ఆ సహాయం చేయడానికి పూనుకుంటారా ?

శ్రీ జి రాజారాం :—వెనుకబడిన తరగతుల జాబితాలో చేరకపోయినా ఆర్థికంగా వెనుకబడినవారికి ప్రభుత్వం సహాయం చేయడం చేరుగుతున్నది. ఇప్పుడు మళ్లీ పునరాలోచన చేయడం కష్టమని మనవి చేస్తున్నాను.

Sri Ch. Parasurama Naidu (Parvathipuram) :-The Constitution has defined as to what are the backward classes within the concept of it. They are socially and educationally backward. The Hon. Minister has said the average income of the Jhetty community is Rs. 2,500 and therefore they are eliminated from the Backward Classes list. That is certainly not the criteria which the Constitution has prescribed.

8-50 a. m.

Mr. Speaker :—We will discuss later about the constitutional matter.

Sri Ch. Parasurama Naidu :—That is no criteria at all. A wrong criteria has been adopted. A rich man may be avoided but not the entire set of people.

శ్రీ జి. రాజారాం :-వారు ఆర్థికంగా బాగుగా ఉన్నారు. వారి అక్యుపేషను అగ్రికల్చర్ వారిలో చదువుకున్నవారి సంఖ్య. విద్యార్థుల సంఖ్య 10 వ తరగతిలో కాని, ఇంటర్మీడియట్‌లో కాని చాలా ఎక్కువ ఉంది.

శ్రీ అనంత వెంకటరెడ్డి (అనంతపూర్) :-ఈ లిస్టు నుంచి ఆరె మహరట అనేవారిని కూడా తీసివేసారు. వారు కటికివారు. మాంసము అమ్మేవారు. వారు చాలా బ్యాకువర్డు. వారిని ఈ లిస్టులో ఇన్‌క్లూడ్ చేస్తారా ?

(జవాబు లేదు)

శ్రీ ఎస్. వెంకటరత్నం గుంటూరు (II):-వారు తీసుకున్నటువంటి పరిస్థితులు చెప్పుకోతగినవిగా లేవు. ఎంక్వయిరీ కూడా థరోగా జరుగలేదు. కాబట్టి ప్రభుత్వం ఇప్పుడైనా పునరాలోచన చేయడం మంచిది.

Mr. Speaker :-He has already said so. The commission has given and in the appropriate time it will be reconsidered.

శ్రీ పి. శ్రీరామమూర్తి :-5 సంవత్సరాలక్రితం కమిషను రిపోర్టు ప్రకారం కొన్ని కులాలవారిని ఆ లిస్టునుంచి తొలగించారు. కొన్ని కులాలను ఇన్‌క్లూడ్ చేసారు. 2 వేల రూపాయలు ఆదాయం మీద చూసినట్లు మంత్రిగారు తెలియజేసారు.

స్కాలర్‌షిప్పు ఇచ్చేప్పుడు 8 వేల రూపాయలకన్నా తక్కువ ఆదాయం వచ్చేవారికి ఇస్తున్నారు. కాబట్టి ఇప్పుడు ఇంకొక కమిషనును వేసి వారిని తీసుకొనడానికి ప్రయత్నం చేస్తారా ?

Mr. Speaker :-From time to time the Commission will be appointed and not every time when there is a grievance.

UNAUTHORISED OCCUPATION OF HUSSAINSAGAR BED

40—

*8544—Q. Sri A. Sreeramulu (Eluru) —Will the Minister for Municipal Administration be pleased to refer to the answers given to Question Nos. 4334 and 3285 dated 6-7-74 :

(a) whether the dispute in regard to title of the Shikam of Hussainsagar (S.Nos. 9/2 to 9(20) pending in the City Civil Court has been settled ;

(b) if so, the details of the decision of the Court ;

(c) the steps taken by the Government to evict the encroachers ; and

(d) the extent of Government land under unauthorised occupation and the encroachers?

The Minister for Revenue (Sri P. Narasa Reddy) :— (a) Yes Sir.

(b) The claims of the Plaintiff and the other respondents (other than Government for an area of 19.9 acres out of S. Nos. 9/15 to 9/19 have been dismissed treating the land as Government land.

(c) In pursuance of the Judgement of the City Civil Court, the land measuring Ac. 10–12 gts. on the eastern side of the Secretariat Compound wall has been handed over to P.W.D. (R & B) and it has been fenced. An area of 0.18 gts. is under the unauthorised occupation of 19 hut dwellers and no action has been initiated to evict them as they are all slum dwellers. As regards the eviction of the buildings occupied by Sri Konda Laxman Bapuji and Smt. S. L. Gunti, the Tahsildar, Hyderabad Urban has initiated action and issued notices under Lond Encroachment Act for evicting them. They filed Appeals in the High Court against the Judgment of the City Civil Court and obtained stay orders. Action is being taken to move the High Court to vacate the stay orders.

(d) Besides the buildings of Sri Konda Laxman Bapuji and Smt. S.L. Gunti. about 18 guntas of land is under unauthorised occupation of the following : 19 slum dwellers.

1. Sri Venkatiah.
2. Sri B. Ramulu.
3. Smt. Anathamma.
4. Sri Bheemiah.
5. Smt. Narasamma.
6. Sri Laxmiah.
7. Sri Narasimha.
8. Smt. Nagamma.
9. Sri Narasimha.
10. Sri P. Mallaiah.
11. Sri P. Narasimha.
12. Sri E. Raiaiah.
13. Sri M. Balaiah.
14. Sri Patar Rajaiah.
15. Sri A. Rajaiah.
16. Sri K. Sailoo.
17. Sri Harikishan.
18. Sri Chettiar.
19. Sri Narasimha.

The case of Sri Konda Laxman Bapuji and Smt. S. L. Gunti is now before the High Court and is covered by stay orders. Hence the matter is subjudice.

Sri A. Sriramulu :—This is a very important issue which attracts a sort of controversy in this House between the Hon. Minister for Municipal Administration and the member Mr. Konda Lakshman. Our Chief Minister also made an affirmative statement that within six months time he would evict anybody whatever be the status of the man who has encroached. Now we are told that a suit has been decided in favour of the Government. This is a Government site and it has been unauthorisedly occupied by the Hon. Member of this House. I want to know on what date this decision of the Court became availalable and what immediate action was taken by the Government to immediately evict the encroacher without allowing him to get an opportunity to rush to the High Court and get a stay.

(శ్రీ) కె. వెంగళరావు:—లాండువరకు ఇమ్మీడియట్ యాక్షను తీసుకున్నారు. ఆక్యుపై చేసుకున్నారు. అక్కడి హౌసు ఉంది కనుక రూల్సు ప్రకారం 30 రోజులలో ఎవిక్టు చేయమని ఎవిక్షను నోటీసు ఇచ్చారు. వారు హైకోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారు.

Sri A. Sriramulu :—When the decision became available what further action was taken. We want to know as to how much time has been allowed in between the stay given and when the matter was referred to the High Court.

శ్రీ జె. వెంగళ రావు:—దీనిలో చాలా ప్రాంప్టుగా ను తీసుకున్నారు కావాలంటే ఆ డేట్సు కూడా మీకివ్వడానికి అభ్యంతరం లేదు.

9-10 a.m.

శ్రీ వి. శ్రీ కృష్ణ :—ఇది ఒక లీగల్ విషయం అనుకొండి. ఈ విషయం చర్చకు వచ్చినప్పుడు యీ ఆక్రమణ చేసిన వ్యక్తి మన లెజస్లేటివ్ అసంబ్లీ ఫ్లోర్ నుంచి నాకు వ్యతిరేకంగా కోర్టు తీర్పు వస్తే ఆ నాడు ఖాళీ చేస్తానని ఒక స్టేట్‌మెంట్ చేశారు.

Mr. Speaker :—That statement is not violated now.

శ్రీ వి. శ్రీ కృష్ణ :—హైకోర్టులో ఉంది. హైకోర్టులో నాకు వ్యతిరేకంగా తీర్పు వస్తే నేను నాడు ఖాళీ చేస్తానని చెప్పారు.

శ్రీ జె. వెంగళరావు :—హైకోర్టులో కాదు, సిటీ సివిల్‌కోర్టులో కేసు ఉంది. వాళ్ళను డిసుమిసు చేసి గవర్నమెంటు రైట్స్‌ను అవహోల్డ్ చేసింది.

Mr. Speaker :—Still it is pending in the High Court.

శ్రీ వి. శ్రీకృష్ణ :— ఆ నాడు యే కోర్టులో ఆయితే ఉందో ఆ కోర్టులో జడ్జిమెంటు వస్తే నాకు వ్యతిరేకంగా ఉంటే నేను ఎవిక్ట్ చేస్తానని చెప్పారు. వారి స్టేటుమెంటు ఉంది చూడండి. దానిని బట్టి అయినా స్టేను వెకేట్ చేయించటానికి అవకాశం ఉందేమో పరిశీలన చేశారా ? ఇక్కడ మెంబరుగా వారి వెనుకటి స్టేట్‌మెంట్ చదివారా ?

*Sri P. Narsa Reddy:— We have asked the Advocate General to appear in the High Court on behalf of Government. It is true that Hon'ble Member had given a statement that 'the moment the Court decides that this land belongs to Government, I will vacate'. But neverthless he disputed the judgement of the Court.

Mr. Speaker:—He said ultimate decision, not intermediate decision-without resorting to execution proceedings, he would himself voluntarily vacate.

శ్రీ వి. శ్రీ కృష్ణ —ఆ రోజు పెద్ద కాంట్రవర్సీ వచ్చి పెద్ద చర్చ వచ్చిన తర్వాత యీ యిస్యూ వైన యిందుకు చర్చ వచ్చింది? ఇది కోర్టులో ఉంది

Mr. Speaker:—It does not form part of the question.

శ్రీ వి. శ్రీకృష్ణ:—ఇది గవర్నమెంటు ప్రశ్న అండి. ఇప్పుడు కోర్టులో ఉన్న కేసు ఆ తీర్పు "వాకు వ్యతిరేకంగా వస్తే ఖాళీ చేస్తాను" అనేది యిప్పటికి ఉన్నట్టు వంటి స్టేను వెకేట్ చేయించడానికి ఉపయోగపడుతుందేమో పరిశీలించారా?

Mr. Speaker:—The statement made by the party in the House is not going to be questioned in the Court against him nor the court is going to take cognisance of the fact.

*Sri Syed Hasan (Charminar):— Sir, the Government had replied, it has been decided by the Court that the land belongs to the Government. I want to know whether the Muslim Wakf Board is also a party to this case? Because Muslim Wakf Board had claim over that.

*Sri P. Narsa Reddy :— Muslim Wakf Board is not a party to the suit nor there is any wakf property involved. This is an inam land.

Sri C.V.K. Rao:— This concerns to an important member of this House who is on the side of Treasury Benches. I would like to know that what are the steps taken by the Leader of the ruling party to vacate this gentleman from the land which he unauthorisedly occupied. What has he got to say on this. When a member has committed a particular irregularity, the House has a right to seek from him what he has got to say.

Mr. Speaker :—This question need not be answered.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:— ఇప్పుడు కొండా లక్ష్మణ్‌గారి పైన యాక్షన్ తీసుకున్నారు. అదే విధంగా యీ నాడు గవర్నమెంటు లాండ్స్‌పైన యెంతమంది కబ్జా ఉందీ, ఎంతమంది కట్టుకున్నారు, వారిపైన యాక్షన్ తీసుకోవడానికి ప్రభుత్వం తయారుగా ఉందా, కాంపౌండ్ వాల్స్ వేసుకున్నారు, బిల్డింగ్స్ కట్టుకున్నారు. ఆ హామీ మాకు యెక్కడైనా ఉందా?

శ్రీ జె. వెంగళరావు—ఎక్కడెక్కడ యెవరెవరు ఉన్నారో వ్రాసి పంపించండి, తెల్లవారగానే తప్పకుండా ఖాళీ చేయిస్తాము.

Sri A. Sriramulu :— On what date the High Court granted stay and on what date the Government Pleader filed a petition for vacation of the stay. What exactly has happened to the petition for vacating the stay.

*Sri P. Narsa Reddy :— The date of the order of the High Court is not here; but the suit was decreed on 11-11-1975. For eviction he wanted 3 months time.

Sri A. Sriramulu :— I have a very valid apprehension. This must be an exparte suit.

Mr. Speaker :—Very often it is so. It is very easily granted also.

Sri A. Sriramulu :— This is such an important question, where the C. M. took a very firm stand - "whatever his status might

be whether he his big or small, the encroacher is certainly going to be evicted." It was a commitment on the part of the Chief Minister. When that is the background, is it not the duty of the Government to direct the Govt. Pleader to be present in the Court so that exparte orders are not passed.

శ్రీ జె. వెంగళరావు —ఇల్లు ఆయనకి కేటాయించడం జరిగింది అనే కలర్డరు ప్రూఫ్ అయ్యారు వేరెంట్ లాండ్ అంటా స్వాధీనం చేసుకున్నాము కానీ ఆయన ఉన్న యింటిని మొత్తం కైము యిచ్చుకుంటా మెటా స్వాధీనం చేసుకుంటారు? ఆ యింటి కోసం తహశీల్దార్ వెకేట్ చేయమని నోటీసు యిచ్చాము ఇంతలోగా ఆయన వెళ్లి స్టే తెచ్చుకున్నాడు.

Mr. Speaker :—In property matters normally stay is granted.

Sri A. Sriramulu :— This is a matter wherein an important person, an Hon'ble member of this House is involved. He has a huge unauthorised construction on the Government land. The Court has decided in favour of the Government. Is it not prudent or desirable on the part of the authorities to expect that this gentlemen will immediately rush to the High Court. Government might have directed the Government Pleader to be present all through 24 days so that he (G. P.) can oppose his stay petition. Was that arrangement made?

*Sri P. Narsa Reddy :—Government Pleader cannot be expected to stand present all the 24 days in the Court unless Government directs him to do so. Government was aware that the party may go to High Court. We asked the Government Pleader to be attentive on it, but neverthless, stay was issued. We have asked the Advocate General to present.

Sri A Sriramulu: Sir, I cannot understand this. What is the job of the Government Pleader? He is paid for it; he must be in the Court.

శ్రీ జె. వెంగళరావు :—తమరు తెలుసుకోవలసింది ఏమిటంటే వీరు యెక్కడో బిజినెస్‌లో ఉన్నప్పుడు వారుగారో బుక్కునపోయి స్టే తీసుకొని వస్తారు. ప్రతిచోట, ప్రతి ఎడ్వొకేట్‌లో యెవ్వరిని కూర్చుంటారు.

Mr Speaker:—Normally the Government Pleader is properly instructed to appear, he will appear or he will arrange somebody to appear.

Sri A Sriramulu ;—Whether instructions were given asking the Government Pleader, on behalf of the Government to appear in the Court and whether ex parte orders were passed. That has to be clarified because the entire House is interested.

Mr. Speaker : It will be done after final orders are passed.

Sri A Sriramulu ;— We should be informed of it as to what steps have been taken by the Government. Let the Minister enquire into the matter and inform us.

*Sri P. Narasareddy:—Is it the way of showing respect to another Member, by asking that the Government must immediately evict him and his family members and even put them on the road.

Mr. Speaker:—Even Government has no right to do that.

(శ్రీ జె వెంగళరావు;—అది కాకుండా లాండ్ అంతా అక్యుపై చేస్తాము ఇంటిలోనివి అన్ని ఒకేసారి బయటకు తీసుకువచ్చి పారేయండి అంటే మీరే ఆర్డర్ను మెంటు మ పన్ తీసుకువస్తారు యెట్లా చేశారని.

Sri A. Sriramulu :—I take objection to the Minister's reply After all, we are guided by law and the commitment which our Hon'ble C. M. has made. When the Chief Minister has made a commitment that within 6 months he will evict anybody who encroached the Government land, he should have taken into consideration the human aspect also.

Mr. Speaker :—Even to evict and take possession, it will take 6 months time after the judgment has been delivered. You have to obtain public copies of the judgment and several procedures have to be followed. Even the Chief Minister will not be able to do overnight.

Sri A. Sriramulu :—I agree, that is the due course of law.

(శ్రీ జె వెంగళరావు:—అక్కడ కూడా (శ్రీరాములుగారు చెప్పినట్లు లాండ్ అంతా తీసుకున్నాము, హవుస్ను వెకేట్ చేయడానికి సఫిసియంట్ టైం యివ్వాలి, హవుస్ను వెంటనే యెట్లా అక్యుపై చేస్తాము.

Sri A. Sriramulu :—I would request you to appreciate my anxiety because we should set an example to the outside world.

Mr. Speaker,—I am saying, with all the power at his command even the Chief Minister, I think, wont do it overnight. If he does it, it will not be legal.

(శ్రీ వంకా సత్యనారాయణ (కైకలూరు):—హైకోర్టులో యిచ్చినవి, అదేవిధంగా సిటీ సివిల్ కోర్టులో యిచ్చినవి కాపీలు అన్ని కూడా మన హవుస్లో సరఫరా చేస్తారా?

(శ్రీ జె. వెంగళరావు:—కావాలంటే లైబ్రరీలో పెట్టమని చెబుతాను

(శ్రీ వంకా సత్యనారాయణ:—ఈ బడ్జెట్మీద చాలామంది సభ్యులు పాల్గొన్నారు. మంత్రిగారి మీద ఆ మెంబరు చాలెంజ్ అటువంటిదానికి పబ్లిక్ ప్రాముఖ్యం ఉంది.

(శ్రీ జె. వెంగళరావు:—మీకు చదవాలని యింట్రస్ట్ ఉండి, కావాలంటే, లైబ్రరీలో పెట్టమంటే పెట్టిస్తాము.

9-20 a.m.

(శ్రీ ఎమ్. నాగిరెడ్డి:—సివిల్ కోర్టు జడ్జిమెంటు ఇచ్చిన తర్వాత భూములు స్వాధీనం చేసుకున్నారు కలెక్టరు. దాని విషయంలో అతను హైకోర్టుకు అపీలు వెళ్లారు అంటున్నారు. హైకోర్టుకు గవర్నమెంటు ప్లీడరు హాజరు కాకుండానే స్టే ఆర్డరు ఇచ్చారా? నోటీసు ఇవ్వకుండానే స్టేఆర్డరు ఇచ్చి ఉంటే

[illegible] వేసి స్టే ఆర్డర్ కొట్టు చేయమని ప్రభుత్వం కోరారా? చేసారా? హైకోర్టు దానికి ఏమి చెప్పినారు?

*Sri P. Narasa Reddy—We have submitted a petition to vacate the stay orders and asked the Advocate General to appear.

Sri A. Sriramulu —According to the recent ordinance issued by the Government in respect of encroachments in municipal areas, there is no jurisdiction for the courts. Does the ordinance apply or not to this particular encroachment? How did the Court entertain this particular gentleman's request?

*Sri P. Narasa Reddy :-Where a question of title is involved, our ordinance of restraining the court from entertaining, does not apply.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఇంజక్షన్లు తక్కువ ఇంపార్టెన్సు ఉన్న విషయాలలో కూడా ఇన్‌ఫర్‌మేషన్, హైకోర్టు జడ్జిమెంటు పబ్లిష్ చేసారు. ఇది చాలా ఇంటరెస్టింగు కేసు. అందులో పాల్గొనక సంబంధించిన కాబట్టి ఈ పబ్లిక్‌లో కూడా ఎవెయిలబుల్ అయ్యేట్లు చేసినచో కాబట్టి జడ్జిమెంటు కాపీ అందచేస్తారా?

Mr. Speaker :-If you want, you can have a final judgment copy. We will keep a copy in the library.

Construction of Bridges on the Stream Flowing Across The Govt. Road at Yadiki etc., Villages

41—

"7739—(Z) Q.—Sri D. Venkata Reddy (Gooty) :—will the Minister for Public works Department be pleased to state :

(a) whether it is a fact there is a stream flowing across the Government road at Yadiki, Peddapeta, Vemulapadu, Eguduru of Tadipatri taluk;

(b) whether estimates have been prepared to construct bridges on the stream ; and

(c) if so, when the construction work of the above bridges will be taken up ?

The Minister for Public Works (Sri Ch. Venkata Rao):—(a) Yes Sir.

(b) While proposals for construction of a high level bridge on Nellore-Bellary-Bombay Road near Peddapeta are underscrutiny, detailed estimates for construction of high level bridges at Vemulapadu and Eguduru villages on Tadipathri-Rayalacheruve road are under preparation. Administrative sanction for estimate for construction of a bridge at Yadiki has been accorded for Rs. 5.55 lakhs.

(c) The bridge work at Yadiki is expected to be taken up soon. Estimates in respect of the other proposed bridge are yet to be finalised by the Chief Engineer (Roads and Buildings).

ఎ. అవునండి. బి నెల్లూరు, బళ్లారి, బొంబాయి రోడ్డు పై హైలెవెల్ వంతెనల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి. తాడిపత్రి, రాయచోటి రోడ్డు వేములపాడు వేగూరు గ్రామాల వద్ద వంతెనల నిర్మాణానికి సంబంధించిన అంచనాలు తయారు చేయబడుతున్నాయి. యాడికి వద్ద రోడ్డు వంతెనల నిర్మాణానికి సంబంధించి రోడ్డు, భవనాల చీఫ్ ఇంజనీరు నుంచి అందినవి. 50 లక్షల 50 వేలకు ఎస్టిమేటు సాంక్షన్ అయింది.

పి ప్రభుత్వం అంచనా ఆమోదించిన వెంటనే యాడికిద్ద వంతెన నిర్మాణం ప్రారంభించబడ గలదని ఆశించబడుతున్నది. మిగతా అంచనాలు చీఫ్ ఇంజనీరు రూపొందించాలి.

శ్రీ డి వెంకటరెడ్డి (గుత్తి):—నెల్లూరు బళ్లారి రోడ్డులో యాడికి, వేములవాడ, ఇడూరు, పెదపాడు రోడ్డులలో వర్షాకాలంలో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు అక్కడ బస్సు రవాణా కూడా అప్పుడప్పుడూ నిలిచిపోతూ ఉన్నది. మంత్రిగారు ఆ విషయంలో తక్షణం చర్య తీసుకుని రోడ్డు నిర్మాణానికి, వంతెన నిర్మాణానికి పూను కంటారా?

శ్రీ సిహెచ్. వెంకటరావు:—నాల్గు స్థలాలలో బ్రిడ్జిలు కట్టడానికి ఎస్టిమేట్సు తయారు అవుతున్నాయి యాడికి మీద హైలెవెల్ బ్రిడ్జి కట్టడాని 5 లక్షల 50వేలు సాంక్షన్ అయింది. పని వెంటనే ప్రారంభించబడుతుంది. మిగిలిన మూడు స్థలాలలో హైలెవెల్ బ్రిడ్జీ కట్టడానికి ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నది. ఆఫీసర్లనుంచి ఎస్టిమేట్సు రాగానే వెంటనే సాంక్షన్ చేయబడుతాయి.

శ్రీ డి వెంకటరెడ్డి:— ఆ పని ఎప్పుడు ప్రారంభిస్తారు? ఎప్పుడు పూర్తి చేస్తారు?

శ్రీ సిహెచ్. వెంకటరావు — యాడికి బ్రిడ్జి కి పెద్దలు పిలిచి మొదలు పెడతాము. మిగతా మూడు ఎస్టిమేట్సు రాలేదు. రాగానే సాంక్షన్ చేసి మొదలు పెడతాము

శ్రీమతి జె ఈశ్వరీబాయి —ఇప్పుడు వర్షాలలో ఎక్కడి వాళ్లు అక్కడ ఆగిపోతున్నారు రోడ్డుకు అడ్డంగా వాగు ఉండడంచేత ఎస్టిమేటు తయారు అయిందా. ఎంతకు తయారైంది తయారైతే పని మొదలు పెడతారా? పెట్టకుంటే ఎప్పుడు మొదలు పెడతారు? ఎందుకి చేసే ప్రజలకి చాలా కష్టంగా ఉంది

శ్రీ సి.హెచ్ వెంకటరావు:—నాలుగు స్థలాలగురించి చెప్పాను. అన్ బ్రిడ్జెస్ చాలా ఉన్నాయి మన రాష్ట్రంలో. ఒక్కొక్కటి ప్రయారిటీ ప్రకారం తీసుకుంటాము. యాడికి మొదలు పెడతాము. మిగతా మూడు ఎస్టిమేట్సు రాగానే మొదలు పెడతాము.

Taking of New Minor Irrigation works during 1976-77

42—

*7689 Q —Sri Nallapareddi Sreenivasul Reddi:—Will the Minister for Minor Irrigation be pleased to state:

(a) whether new minor irrigation works will be taken up in the State atleast during 1976-77 or only spill over works will be continued,

(b) if so, why:

(c) whether the new minor irrigation programmes will be taken up at least in backward areas ;

(d) by what time the present spill over works will be completed?

The Minister for Minor Irrigation (Sri Ayam Venkat Reddy):—(a) Under Central Assistance Programme and Tribal Programme, Drought Prone Areas Programme, new works are being taken up. under Normal programme there is a ban on taking up new schemes without Government's approval until the spill over schemes are completed.

(b) New works are taken up as explained above, taking into consideration the availability of funds.

(c) All the works taken up under Central Assistance programme are in backward areas only. Under the Normal programme also amounts are earmarked for being spent in backward taluks.

(d) Most of the spill over works of Normal Programme are expected to be completed by 1977.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి : ఇప్పుడు ఆ సిక్సు పాయింటు ఫార్ములాలో కూడా రాబోయే రెండు సంవత్సరాలలో స్పిల్‌ఓవర్ వర్క్స్ కంప్లీట్ చేయకుండా కొత్తవి చేపట్ట డానికి అవకాశం లేకుండా పోయింది. ఉన్న డబ్బు అంతాముందు స్పిల్‌ఓవరు వర్క్సుకే ఖర్చు చేయాలని ప్లానింగు కమిషన్ కూడా నిర్ణయించినందు వల్ల సిక్సుపాయింటు ఫార్ములా క్రింద కూడా స్పిల్‌ఓవరు వర్క్సుకే సరిపోవు. ఇక పోతే డ్రవుట్ ప్రోన్ ఏరియాస్‌కి చాలా తక్కువగా ఉంది నార్మల్ ప్రోగామ్ క్రింద అన్ని తాలూకాలలో కూడా కనీసం లక్ష లోపు వి. వచ్చే పనులు అయినా కొత్త పనులు తీసుకునే దానికి అనుమతి ఫ్తే తప్ప కొత్త పనులు ప్రారంభించడానికి అవకాశం లేకుండా పోతూ ఉంది. ఉదాహరణకు చెప్పాలంటే ఒక్క హెడ్ స్లూసు ఖరీదు 20 వేలు చేస్తుంది 26 వేలు పెట్టి వదిలే ఆది సిల్టప్ కాకుండా ఉంటుందా ? అటువంటి 26 వేల వర్క్సు కూడా పనం చేపట్ట లేకుండా ఉన్నాము. ముఖ్యమంత్రిగారు దీనిని పరిశీలించి కొత్త వర్క్సు కూడా కనీసం 50 వేలు కనీంది, లక్షలోపు కానీంది చేపట్ట డానికి అనుమతి ఫ్తే బాగుంటుదేమో పరిశీలిస్తారా ?

శ్రీ ఆనం వెంకటరెడ్డి:—నార్మల్ ప్రోగ్రామ్ క్రింద దాదాపు 120 స్పిల్‌ఓవరు వర్క్సు మిగిలి ఉన్నాయి 1-7-76 నాటికి. వీటికి దాదాపు 540 లక్షలు ఖర్చు అవు తున్నాయి కాని ఈ సంవత్సరం 200 లక్షలు ప్రొవైడు చేసాము. వచ్చే సంవత్స రంలో ఈ 274 లక్షలు పోను ప్లానులో 500 లక్షలు కేటాయించడకాయి. అందు వల్ల 78 లో కొత్త స్కీమ్సు అన్నీకూడా తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ ఇయర్ ఎండులో కొత్త స్కీమ్సు కూడా నెక్స్టు ఇయర్‌కు పెట్టడానికి అవకాశం ఉండేట్లు సాంక్షన్ కూడా తీసుకోబడుతాయి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి :—నేను కోరింది ఓకే. ఈ 20, 30 వేల విలువ చెంది అత్యవసర పరిస్థితి ఉంది, ఎదో సప్లయి చేయాలంటే రివెటుమెంటు

లే: పోరే తెగిపోతుందనో హెడ్‌స్లూసు కట్టకపోతే సిల్టప్ అయిపోతుందనో అటు వంటి ఏవన్నా చెకప్ చేసేందుకు అనుమతిస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :—అవి మైంటినెన్స్ క్రిందకు వస్తాయి హెడ్‌స్లూయిస్ పడ్డాయి చానెల్ పోయిందని అంటే మైంటినెన్సు క్రింద తప్పకుండా చేస్తున్నారు. అట్లాంటి చిన్న విషయాలకు ఇబ్బంది ఏమీ లేదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— ముఖ్యంగా వెనుకబడిన తాలూకాలు చాలా ఉన్నాయి. అటువంటి తాలూకాలలో బేక్‌వర్డు ఏరియాస్‌లో ఏమన్నా తీసుకున్నారా ? తీసుకుంటే ఏ జిల్లాలో, ఏ తాలూకాలో తీసుకున్నారు ?

శ్రీ ఆనం వెంకటరెడ్డి :— మైనరు ఇరిగేషన్ వర్క్సు అన్నీ కూడా తెలంగాణాలో గానీ రాయలసీమలో గాని సర్కారు జిల్లాలలో గానీ బేక్‌వర్డు ఏరియాస్ లోనే ఎక్కువగా తీసుకోవడం జరిగింది.

శ్రీమతి జె ఈశ్వరీబాయి :—తెలంగాణాలో గానీ ఆంధ్రలోగానీ ఏ ఏరియాస్ లో మీరు చెకప్ చేసారు.

శ్రీ జె. వెంగళరావు :—తెలంగాణాలో 9 జిల్లాలలో రాయలసీమలో 4 జిల్లాలలో సర్కారు జిల్లాలలో 6 సూత్రాల పథకం క్రింద వచ్చిన బాక్‌వర్డు ఏరియాలలో సంవత్సరానికి దీనికోసం సుమారు 45 కోట్ల రూపాయల దాకా ఖర్చు పెట్టబడుతుంది. ఎల్లారెడ్డి తాలూకాలో కూడా తాటివారి మత్తడి అనే స్కీము ప్రభుత్వం ఇప్పుడు సాంక్షన్ చేయబోతున్నది.

రిపోర్టులు మన ముందు వుంటూ వచ్చినవి. ఒక అడ్మినిస్ట్రేటర్, ఒక పొలిటీషియన్ అనుభవాలను, సలహాలను పరిస్వీకరించి పంచాయతీ రాజ్ వ్యవస్థను ముందుకు తీసుకుపోవాలనే ప్రయత్నముతో ఈనాడు రాష్ట్రపతి పాలన ద్వారా దీనిని చేస్తున్నది. పంచాయతీరాజ్ వ్యవస్థను 1959లో ప్రవేశపెట్టినప్పుడు ఈ సంస్థల ద్వారా ప్రజాచరణ, భాగస్వామ్యము ఎట్లా వుంటూ వచ్చింది, గత 4, 5 సంవత్సరాలుగా ఆ ప్రయత్నము ఎందుకు కోల్పోయినదనేది సమీక్ష చేసుకొనవలసిన అవసరం వుంది వాటిని సమీక్ష చేయడంలో మంత్రిగారు కొంత ప్రోత్సాహం చూపించివుంటే బాగుండేది. ఆ ప్రయత్నము జరగలేదని నేను అభిప్రాయపడుతున్నాను. ఒకనాడు ప్రజల ఆశాజ్యోతిగా, ప్రజలు ఆశలు పెట్టుకున్న సంస్థగా, ప్రజల అవసరాలను తీర్చే సంస్థలుగా, ప్రజలు ప్రభుత్వంలో పాల్గొనే సాధనాలుగావున్న ఈ పంచాయతీ వ్యవస్థను ఈనాడు ఎవరూ పట్టించుకోకుండా ఎవరికీ ప్రేమ, శ్రద్ధ, అభిలాష లేనివిగా ఎందుకు విస్సారంగా, నిర్జీవంగా, జీవచ్ఛంగా తయారైనాయో ఆలోచించాలి ఇది కేవలం వర్గకలహాలవల్ల, ముఠా కలహాలవల్ల జరిగిందని నేను అభిప్రాయపడడం లేదు. రాజకీయాలు వున్నంతకాలం పార్టీలలో పార్టీలు, వర్గాలలో వర్గాలు ఏదోమాదిరి వుంటూనే వుంటాయి. రాజకీయాలు మనిషిని చైతన్యవంతం చేస్తాయి. అంతేకాని నిర్జీవం చేసే పరిస్థితి లేదు. కాని ఈ సంస్థలు నిర్జీవం కావడానికి ప్రధానమైన కారణం నా దృష్టిలో ప్రభుత్వానికి ఈ సంస్థలపట్ల గల విశ్వాసం, ఈ సంస్థలద్వారా గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు సాధించాలనే పట్టుదల క్రమక్రమంగా సన్నగిల్లిపోవటమేనని అనిపిస్తున్నది. అంతేకాకుండా ఈ సంస్థకు ప్రాణం పోసే పంచాయితీ రాజ్ ఉద్యోగులకు సర్వీస్ కండిషన్స్ ఏర్పాటు చేయకుండా, ఈ కార్యక్రమాల కొరకు పనిచేస్తున్న వారికి ఇంటరెస్టు, ప్రోత్సాహం లేకుండా వుండట వల్ల ఈ సంస్థ నిర్జీవం అవుతున్నదని నేను అభిప్రాయపడుతున్నాను. పంచాయతీరాజ్ పుట్టినప్పుడు వున్న బి.డి.ఓ., వి.ఎల్.డబ్ల్యు. ఈ రోజు ఏమి అయ్యారు. వారి జీవితాలు ఏమయ్యాయి అని సమీక్షిస్తే వారి వల్ల ప్రభుత్వానికి వున్న అభిప్రాయం అంతా అవుతుంది బి.డి.వో.గా, వి.ఎల్.డబ్ల్యు.గా చేరినవారి బ్రతుకు ఎదుగూబొదుగూ లేకుండా కేవలం పేరు మార్పుతో వి.డి.వో.గా చెలామణి అవుతున్నారు. రెవెన్యూ డిపార్టుమెంటులో పని చేసిన గుమాస్తా డెప్యూటీ కలెక్టరు అవుతున్నాడు. పబ్లిక్ రిలేషన్స్‌కు సంబంధించినవి, సోషల్ వెల్‌ఫేర్‌కు సంబంధించినవి కొన్ని పంచాయతీ రాజ్‌కు కలపడం, కొన్ని తీసివేయడం చేస్తూ ఎవరికి అనుకూలమైన నిర్ణయాలు వారు చేస్తూ వుండటంవల్ల ఈ వ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగులలో ప్రోత్సాహం లేకుండా, నిర్జీవంగా వుండటానికి కారణంగా వుంది. పంచాయతీ వ్యవస్థకు పునాది అయిన ఉద్యోగుల పరిస్థితి మెరుగు పరిచే పరిస్థితి లేకుండా, పంచాయితీ సంస్థలకు విధులను అదనంగా కేటాయించే పరిస్థితి లేకుండా, ఈ సంస్థకు ఇదివరకు ఏ కార్యక్రమాలు ఇచ్చామో వాటిని తీసివేసి నడిపిస్తున్న ఈ సమయంలో విప్లవాత్మకమైన బిల్లు తెస్తున్నాము విప్లవాత్మక చర్యలు తీసుకోబోతున్నామని చెప్పడంలో న్యాయం లేదని మనవిచేస్తున్నాను. చెబుతున్న విప్లవం ఇందులో లేదు కనుక అటువంటి నిర్ణయాలు ప్రభుత్వం ఇప్పటికైనా తీసుకోవాలని వినయంగా కోరుతున్నాను. ముందుగా పంచాయితీ సంస్థ యొక్క లక్ష్యం ఏమిటనేది స్పష్టంగా నిర్వచించాలి, ఈ వ్యవస్థను మమ్మాడామా లేదా అనేది ముందుగా నిర్ణయించుకోవాలి.

11-50 a.m.

మనకు సమ్మతం వుంటే ఈ సంస్థలద్వారా అభివృద్ధి కార్యక్రమాలను అమలుజరపాలి. ఈ సంస్థల పరిస్థితి 59 మంది 64 వున్నాది ఈనాటితో పరిశీలి స్తే మనం చేయవలసినది చాలా వుంది. అలా చేయడంలో చాలా వెనుకబడుతున్నామని అర్థం చేసుకోవాలి. ఇటీవల రాష్ట్రంలో అన్ని జిల్లాలలో జరిగిన సెమినార్స్‌లో జిల్లా పరిషత్ అధ్యక్షులు ఈ సంస్థలకు సరైన వనరులు వుండటంలేదని బాధపడుతూ చెప్పారు. కేవలం ఎన్నికలే ప్రధానం కాదు. ఈ రంగంలో అనుభవం వున్న వెంగళరావుగారు ఇచ్చిన రిపోర్టు ఈ బిల్లులో ఎక్కడైనా స్థానం వున్నదా అని అడుగుతున్నాను. వెంగళరావుగారి రిపోర్టును ఎందుకు గాలిలో పుంచారని అడుగుతున్నాను. ఆ రిపోర్టును ఇచ్చిన బిలవ ఏఓటని అడుగుతున్నాను. రిపోర్టులో వున్న అంశాలను ఎందుకు మార్చారని అడుగుతున్నాను. పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు పోటీ చేయవచ్చునని చెప్పి, పోటీ చేసిన తరువాత రాజీనామా చేయవచ్చునని చెప్పి తరువాత పూర్తిగా బహిష్కరించే మార్పు ఎందుకు వచ్చిందని అడుగుతున్నాను. పది సంవత్సరాలు అయింది కాబట్టి ఆలోచనల్లో మార్పు వచ్చింది, సమాజంలో మార్పులు వచ్చాయి కనుక మార్పు వచ్చింది అని చెబితే అర్థం వుంది. ఇంత స్వల్ప కాలంలో ఎంతో అనుభవంతో జోడీకరించిన అభిప్రాయాలకు, ఈ బిల్లులో చేసిన నిర్ణయాలకు ఎందుకు తేడా వచ్చిందని అడుగుతున్నాను. మనం వెనక్కు పోతున్నామేమోనన్న భయం నాకు కలుగుతున్నది. నేను మనవి చేసేది వెంగళరావుగారి నివేదికపట్ల విశ్వాసం వున్నట్లయితే, వారి కమిటీ ఇచ్చిన అభిప్రాయాల పట్ల విశ్వాసం, భక్తి, శ్రద్ధ వున్నట్లయితే వాటిని ఇవాళ యథాతథంగా అమలు చేయటానికి ప్రయత్నించాలి. నేను వాటిని బలపరుస్తున్నాను. వివేదికలో చెప్పిన వాటిని మనం గౌరవించాలి. వాటికి విన్నంగా నిర్ణయాలు తీసుకోవటం ప్రజలు సహించరు ఇప్పటికైనా సమయం మించిపోలేదు. గౌరవనీయులైన మంత్రిగారు ముఖ్యమంత్రిగారితో, తన సహచర మంత్రులతో ఆలోచించి రేపు ప్రజలకు, సభ్యులకు ఆమోదకరమైన మార్పులు తీసుకురావాలని మనవిచేస్తున్నాను ఎన్నికల విధానంలో చైర్‌మన్ విషయం వచ్చినప్పుడు ఎందుకు పాత పద్ధతికి వెళ్లారో అర్థం కావడంలేదు. ఇక్కడ వచ్చిన భయమేమిటో అర్థం కావడంలేదు. చైర్‌మన్‌ను సర్‌పంచ్‌లు అందరూ కలసి ఎన్నుకునే పద్ధతి ప్రవేశపెడితే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను. పంచాయితీ సంస్థలకు ప్రధానంగా ఆర్థిక స్థోమత కల్పించేటట్లు చూడాలి. పంచాయితీ రాజ్ ఇదివరకు చేసిన కార్యక్రమాలన్నిటిని ఒకదాని తరువాత ఒకదానిని ఈ సంస్థ మంది దూరం చేశారు వీటి అన్నిటిని సమన్వయ పరచే ప్రయత్నం చేయండి. జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో డెవలప్‌మెంట్ బోర్డులు ఏర్పాటు చేసి పంచాయితీ డిపార్టుమెంటు అధ్వర్యంలో, పంచాయితీ రాజ్ శాఖా మంత్రిగారి ఆధ్వర్యంలో, కమిషనర్‌గారి అధ్వర్యంలో పని చేపట్లు చూడండి. రాష్ట్రంలో ఛాంబర్ ఆఫ్ పంచాయితీ రాజ్ అనేది ఒకటి వుంది. పూర్వం వెంగళరావుగారు దానికి అధ్యక్షులుగా వుండగా కొన్ని పనులు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఆ ఛాంబర్ చేస్తున్నది పని ఏమిటో, ప్రజాధనం దేనికోసం ఖర్చు పెడుతున్నారో కూడా ప్రభుత్వానికి పట్టవట్లు లేదు. పంచాయితీలు పోయాయి, సమితులు పోయాయి, జిల్లా పరిషత్తులు పోయాయి. ఈ ఛాంబర్‌ను 33 మంది సభ్యులతో కాన్‌స్టిట్యూట్ చేశారు. 22 మంది

ఎన్నికల ద్వారా వచ్చిన వారు. సమితులు, జిల్లా పరిషత్తులు ఏదు కావడంవల్ల ఆయా ప్రెసిడెంట్లు, అధ్యక్షుల సభ్యత్వాలు ఈనాడు పోయాయి. 3 నెలరు సభ్యులు కలిగిన చాంబర్‌లో 11 మంది సభ్యులతో మాత్రమే పనిచేయడము జరుగుతోంది. నామినేటెడ్ సభ్యులు 11 మంది కూడా పీరియడికల్ ఎక్స్‌టెన్షన్‌తో పనిచేస్తున్నారు. కాబట్టి ఏ కార్యక్రమము యీ చాంబర్ ఆఫ్ కామర్స్ చేస్తున్నది? దీనికి అంతా వృధా ఖర్చు జరుగుతున్నది. దీనివల్ల మనము అపహాస్యము పాలు అవుతున్నాము. అందువల్ల మంత్రిగారు శ్రద్ధ తీసుకొని యీ చాంబర్ ఆఫ్ కామర్స్‌ను రద్దు చేయడము మంచిది. మనము పంచాయితీ రాజ్‌ను 23 సంవత్సరముల క్రితము స్థాపించుకొని పనిచేస్తున్నాము. బి.డి.ఓ.లను, అప్పాయింటు చేసుకున్నాము. కాని యిపుడు అక్కడ ఉన్న ఉద్యోగుల పరిస్థితులను మెరుగుపరచకుండా ఉంటే యీ వ్యవస్థ జీవచ్ఛవములా తయారు అవుతుంది. కాబట్టి దీనిని పునర్ వ్యవస్థీకరించే విధముగా దీనిలో మార్పులు తీసుకురావాలని కోరుతున్నాను. భారత దేశములోని పంచాయితీ రాజ్ సంస్థ ఆదర్శాలను దృష్టిలో పెట్టుకొని యీ వ్యవస్థను పునర్ నిర్మించాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను. 12-00 noon

శ్రీ పి. శ్రీరామమూర్తి (వాగరికటకం) :—అధ్యక్షా, పంచాయితీ రాజ్ శాఖామాత్యులు తీసుకువచ్చిన బిల్లును పురస్కరించుకొని వారికి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. పూర్వ పద్ధతిలో ఉన్న అవినీతి కరమైన యీ పద్ధతులను నిర్మూలన చేసి పటిష్టమయిన ఒక మార్పును యీ శాఖలో తీసుకురావచ్చేట్లు యీ బిల్లును మార్పు చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ శాఖ చైతన్యవంతముగా పని చేయగలందులకు శ్రీ వెంగళరావుగారు, శ్రీ నరసింహముగారలు యిచ్చిన రిపోర్టులను జాగ్రత్తగా పరిశీలన చేసి వారు యీ సభకు సమర్పించిన ప్రాతిపదికపైన బాయింటు వెలెక్టు కమిటీకి వెళ్ళిన తరువాత మంత్రిగారు దీనిలో చాలానే మార్పులు తీసుకు వచ్చినారు. అయితే గ్రామ పంచాయతీల విషయములో డైరెక్ట్ ఎన్నికలు ప్రతిపాదన అనేది కొత్తగా చేయడము జరిగింది. అది చాలా మంచి ప్రతిపాదన. ఇక యీ పంచాయితీ రాజ్ డిపార్టుమెంటుకు మనము 10 కోట్ల రూపాయలకంటే ఎక్కువ కేటాయింపులేకపోతున్నాము. రాష్ట్రము మొత్తములో 16 వేల పంచాయితీలు ఉన్నాయి. అదే రకముగా గ్రామ పంచాయితీలు చాలా ఉన్నాయి. కాని మనము వారికి ఏ విధమైన ఆర్థిక సహాయము చేయలేకపోతున్నాము. గ్రామ పంచాయితీలు స్వచ్ఛందముగా యీ డబ్బును సంపాదించుకోవలసిన బాధ్యత ఉన్నది కాని ప్రభుత్వమువారు కూడా కొంత ఆర్థిక సహాయము యీ పంచాయితీ సంస్థలకు చేయకపోతే అవి అభివృద్ధిలోనికి రాలేవు. ఈ పంచాయితీలకు యివ్వవలసిన కంట్రిబ్యూషన్స్ విషయంలో వారికి చాలా అవస్యముగా ఇవి అందుతున్నాయి. సమితులకు రావలసిన వందల లక్షల రూపాయలు కొన్ని సంవత్సరాల నుంచి గవర్నమెంటు నుంచి రావి వందర్భాలు ఉన్నాయి. తరువాత యీ పంచాయితీ రాజ్ వ్యవస్థ ద్వారా మనము గ్రామసీమలను సమ్యక్యామలము చేసుకోవాలని అనుకున్నపుడు మన ఆంధ్ర ప్రదేశ్ ముందుకుపోయి అన్ని డిపార్టుమెంటులను ఏకము చేసే పంచాయితీ రాజ్ వ్యవస్థను మనము రూపొందించుకున్నాము. ఇపుడు అగ్రికల్చరల్

డ్ర్, పాటక జనము వచ్చి యీ పంచాయతీ సమితులకు వారి వారి కష్టాలను చెప్పుకొని వారి పనులు చేయించుకొని వెడుతున్నారు. పూర్వము రెవిన్యూ డిపార్ట్ మెంటు చేతుల్లో యీ జనము పనులు కాక చాలా బాధపడేవారు ఉదాహరణకు రెవిన్యూ డిపార్టుమెంటుతో 10, 15 ఆఫీసర్లు, తహసిల్దార్లు ఉండినా పనులు అలస్యముగా జరిగేవి. కాని యిపుడు సమితుల ద్వారా యీ అగ్రికల్చర్ లేబర్‌కు చాలా లాభములు చేకూరుతున్నవి. మనకు ఎక్సయిజు డిపార్టుమెంటు ద్వారా 40 కోట్ల నుంచి 100 కోట్ల వరకు ఆదాయము పెరిగినది. ఈ పన్నుల రూపములో వచ్చే ఆదాయములో 100 రూపాయలకు 80 రూపాయలు మనకు గ్రామ సీమల నుంచే వచ్చినా, మనము 100 రూపాయలలో 80 రూపాయలు యీ ఆర్బన్ ఏరియాలలో ఖర్చు పెడుతున్నాము. వారి డబ్బుతో యీ సిటీలలో ఆఫీసర్లు, ఇంజనీర్లు ఎయిర్ కండిషన్ రూములను నిర్మించుకుంటున్నారు కాని ఎంపంచాయతీ రాజ్ వ్యవస్థకు ఏ విధమయిన ఆర్థిక సహాయము చేయడము లేదు. పంచాయతీరాజ్ వ్యవస్థలో ఎన్ని మార్పులు తీసుకొనివచ్చినా వారికి ధనసహాయము చేయకుండా ఏ పనులు జరగవు. కాబట్టి వారికి యివ్వవలసిన ఫయినాన్స్‌ను దెవల్వ్ చేసి గ్రామాలను అభివృద్ధి చేయవలసిన బాధ్యత మనమీద ఉన్నది. ఇక డీలిమిటేషన్ గురించికూడా యీ బిల్లులో చెప్పారు. కాని మంత్రిగారి స్వంత జిల్లాలోనే డీలిమిటేషన్ చేయాలి. అక్కడి పాండ్‌కోడ, రాజంపేట మేజర్ పంచాయతీ సమితిలు ఉన్నాయి. కొద్ది దూరము కాకుండా 50 మైళ్ల దూరములో కూడా యీ విలేజెస్ ఉన్నాయి. కాబట్టి మంత్రిగారు శ్రద్ధతీసుకొని యీ గ్రామాలను తగువిధముగా కలిపి వాటిని సస్యశ్యామలము చేయవలసినదిగా కోరుతున్నాను. ఈ పంచాయితీ సమితి అధ్యక్షులు ఎన్నిక విషయములో వెంగళరావుగారు సూచించిన విధముగా కొంత మార్పు కాయింటు సెలెక్టు కమిటీ స్టేజిలో తీసుకువచ్చారు. కానీ తాలూకా లెవెల్‌లో కొన్ని మార్పులు తీసుకురావలసిఉంది. బిల్లులో వాటిని క్రోడీకరించవలసి ఉంది ఫిర్కాలకు డీలిమిటేషన్ చేసుకొని యీ మార్పులు తీసుకురావలసి ఉంటుంది. ఉదాహరణకు ఒక్క ఎం.ఎల్ ఏకు 5 ఫిర్కాలు ఉంటే బాగుంటుంది కాసన సభ్యులు ఎన్నికల సమయములో చాలా వీలు ఉంటుంది. ఈ డీలిమిటేషన్ కమిటీవారు ఏదో యిక్కడనో మరొకచోటనో టేబుల్ ముందు కూర్చొని నిర్ణయాలు చేసేకంటే గ్రామాలకు వెళ్లి అక్కడ పరిస్థితులు గమనించి అక్కడ శాసన సభ్యులతో సంప్రదించి యీ ఫిర్కాల విషయములో మార్పు తీసుకురావాలి. వెంగళరావుగారి కమిటీ రిపోర్టు ప్రకారము

12-10 p.m. పంచాయతీ వర్ంచ్‌లు 17, 20 వేలు జనాభా గల పంచాయతీ సమితినుంచి డైరెక్టు ఎన్నికలు చేయడము కష్టము కావచ్చు. జిల్లా పరిషత్తు చైర్మన్ పున్నచోట లక్షల మంది వున్నారు. ముఖ్యమంత్రిగారు వచ్చిన చోట వేల మంది వున్నారు. అన్ని పవర్సు యిచ్చారు చైర్మన్‌కు. సమితి ప్రెసిడెంట్సు ఎన్నికలలో మంచివారు రావాలన్నారు. జిల్లాపరిషత్తు చైర్మన్ రావడానికుడే రావాలన్నారు. అది మంచిది కాదు. చేసేప్పుడు సర్పంచి. సమితి ప్రెసిడెంటు, జిల్లాపరిషత్తు చైర్మన్ మూడు బాగు చేయాలి. అంతేగాని జిల్లా పరిషత్తు చైర్మన్‌ను పెట్టుకొని రాజ్యం చేస్తామనుకోవడం పొరపాటు. సర్పంచులకు పైము ఎక్స్‌పెండు చేశాము. జిల్లాపరిషత్తులకు, సమితులకు ఎక్స్‌పెండు చేయలేదు. ఆ రకంగా చేయకూడదు.

అయితే వారు చేసినటువంటి అభివృద్ధికార్యక్రమాలకు పంచాయతి సమితులను జిల్లా పరిషత్తులను తీసివేశారు. పోతే పెంగళరావుగారు సూచించిన ప్రకారము సర్పంచులద్వారా ఎన్నికలు పెడితే న్యాయం జరుగుతుంది. లేకపోతే జిల్లా పరిషత్తు చైర్మన్‌కు సంబంధించి ప్రభుత్వానికి స్వార్థం వుంది ప్రజలలోనుండి నిలబడ్డారని, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా ఒక ఐ ఏ ఎస్ ఆఫీసరును జిల్లా పరిషత్తులో నియమించాలి అని మంత్రిగారి వుద్దేశము చాలా సంతోషం జిలాలో వున్నటువంటి కలక్టరు అధికారం వల్ల పంచాయతిరాజ్ వ్యవస్థను చూడడం లేదు ఎన్నికలు పెట్టినా, పెట్టకపోయినా పంచాయతిరాజ్ వ్యవస్థను జిల్లా కలక్టరు అధికారము నుండి తిప్పించి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును నియమించి ప్రజల పక్షాన సవ్యంగా జరిగేట్లు చూడవలసిందిగా కోరుతూ యీ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులవారికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

కుమారి యం కమల (వరంగల్) :— అధ్యక్ష, పంచాయతీరాజ్ మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పాలి పంచాయతిరాజ్ యీ దేశములో, రాష్ట్రములో, మొట్టమొదట 59 లో అడ్మినిస్ట్రేషను లెవలులో వచ్చింది. 20 సంవత్సరాలలో రాను రాను అసలు పంచాయతిరాజ్‌లో మార్పులు తీసుకువచ్చాగు. ఈ మార్పులు ప్రజలకు ఎంతవరకు సహాయపడుతున్నవి. పంచాయతి బోర్డులో డైరక్టు ఎన్నికలు పెట్టారు. పంచాయతి సమితిలో డైరెక్టు ఎన్నికలు పెట్టారు. కాని జిల్లా పరిషత్తు చైర్మన్‌ను సమితి ప్రెసిడెంట్లు ఎన్నుకోవాలని పెట్టారు. దానివల్ల మనము ఒక స్వార్థానికి పోయినట్లు కనబడుతున్నది సంకల్పరాలుగా పరిపాలన చేస్తూ యీ రాజ్యములో ఉండే ప్రతివాడికి అనుకూలమైనటువంటి వాతావరణం కలుగజేయాలని చూస్తున్నాం. కాని జిల్లా పరిషత్తు చైర్మన్‌ను సమితి ప్రెసిడెంట్లు ఎన్నుకోవాలి అన్నాము. దయచేసి ఆ మాటను తీసివేసి పెంగళరావుగారి రిపోర్టులో వున్న విధంగా నిర్వహించుట లేక ఆల్ పంచాయతి బోర్డు మెంబర్సు ఓటు వేయాలని పెట్టాలని మనవి చేస్తున్నాను డైరెక్టు ఎలక్షన్ ఆ విధంగా వుండాలి. నేను 1959 లో జిల్లా పరిషత్తులో కో—ఆప్టెడ్ మెంబరును, ఆ రోజులలో ప్రతి 5 సంవత్సరాలకు మామూలుగా ఒక రకమైన పరిస్థితి వుండేది. తరువాత తరువాత పంచాయతి సమితుల్లో, జిల్లా పరిషత్తుల్లో జరిగే రకరకాలైన విషయాలు అందరికీ విదితమే. ఏ పద్ధతికి తెలియనటువంటిది గాదు, మళ్ళీ అదే ధోరణిలో వెడుతున్నారు. ఆ ధోరణి మారిపోకుండా అదే ధోరణిలో వెడితే ఎంతవరకు బాగుంటుంది? సమితులను జిల్లా పరిషత్తులను రద్దు చేశాము. ఇప్పుడు ఎవరైతే యాత్ర చేస్తున్నారో—ఐ ఏ ఎస్ ఆఫీసర్సు లేక స్పెషల్ ఆఫీసర్సో—వారు దేశ నాయకురాలు ఇందిరా గాంధీగారు ప్రవేశపెట్టిన 20 సూత్రాల కార్యక్రమానికి రాష్ట్రపతి వారంతులు చెప్పినటువంటి మాటలను సమన్వయం చేసుకొని కార్యక్రమాలను నడుపుతున్నారా? మా సమితిలో జరుగుతున్నటువంటి విషయాలను మనవి చేయుతాను. అక్కడ స్పెషలు ఆఫీసరును వేశారు. ల్యాండు ఎక్విజిషను కేసుల విషయం ఎలా వుంది? కర్ర వున్నవాడే బర్రెను కొట్టుకుపోతున్నాడు. స్పెషలు ఆఫీసరును గ్రామ పంచాయతీలో వుండే పెత్తందార్లు యిన్‌ఫ్లూయెన్సు చేయడంవల్ల యీ రోజువరకు ల్యాండు ఎక్విజిషను కేసులు పెనుకబడివ—ఎక్కామికల్లీ బేక్‌వర్డు ప్రాంతాలలో ఒక్కటి కూడా ముందుకు

వెళ్లగొట్టే పెత్తందార్లు చెప్పిన మాటలను కలక్టరుగాని, స్పెషలు ఆఫీసరుగాని, బి. డి. ఓ. గాని వింటున్నారు. ఇప్పుడు మార్పు రావలసిందే. ప్రజా ప్రభుత్వం అన్నప్పుడు వేగంగా చెప్పినదానిని ఆఫీసర్సు అమలు చేస్తేనే ప్రజలకు సహాయం జరుగుతుంది. ఎమర్జన్సీ, 20 సూత్రాల పథకము వచ్చి ఒక సంవత్సరం అయిపోయింది. గ్రామాలలో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉంది. నమ్మకానికి కైసు ఎండార్స్ అని చెప్పాం. డబ్బు వున్నవారికి కాంగ్రెస్ టికట్టు ఇచ్చినా లేక్కాన్ని యిండిపెండెంటుగా పోటీ చేసే పరిస్థితి వుంది. యిదివరలో చాలా మంది యిండిపెండెంట్లు గెలిచిన సంగతి తెలుసు. మనలో మనమే యిండిపెండెంట్లను గెలిపించిన పరిస్థితులు మనకు తెలుసు. పంచాయతి బోర్డులో ఏ విధమైన పద్ధతి అమలు చేస్తారనే దానికి లీడరుగారు జవాబు చెప్పాలి. నేను ఎక్నామిక్సీ బేక్‌వర్డు. నేను దేశానికి సేవ చేయాలనుకున్నాను. సర్పంచు కావాలంటే, ఆర్థికంగా వెనుకబడిన జాతికి చెందినవప్పుడు, గ్రామాలలో ఆర్థికంగా పలుకుబడి లేనప్పుడు ఏమి చేయాలి? నేను సర్పంచు కావడానికి ఏమి చేస్తారు? అనేది అసలు ఆలోచన చేయాలి. ప్రభుత్వం దానిమీద ప్రత్యేకంగా ఆలోచించాలి. కావలసినంత పైసలు అయినా ఫర్వాలేదు ఎలక్షన్సు కావాలని చెబుతున్నాం. ప్రజాస్వామ్యములో ఎలక్షన్సు జరగకుండా వుండకూడదు జరిగినప్పుడు బేక్‌వర్డుకు చెందిన వ్యక్తిని తీసుకురావాలప్పుడు, న్యాయమైనటువంటి సోషల్ వర్కరును తీసుకురావాలంటే కొన్ని సంవత్సరాలుగా గుత్త పెత్తందార్లు పరిపాలన చేస్తున్నప్పుడు యిది ఎలా సాధ్యపడుతుందని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. కాబట్టి దయచేసి దీర్ఘంగా ఆలోచించవలసింది ఏమంటే, సమితులకు పంచాయితీ బోర్డులకు జనరల్‌గా ఓటు వేసి గెలిపించాలంటే ఎంత కష్టం అవుతుందో ఆలోచించండి. దానికి ప్రాతిపదిక మా లీడరుగారు చెప్పాలి. ఏ విధంగా పొందుపరుస్తారు పరిపాలన చేయడానికి వెనుక బడినవారు, వీరు సెక్షన్సు రావడానికి ఏ విధంగా పొందుపరుస్తారనేది మనవి చేస్తున్నాను. అందరికంటే ముందు పంచాయతిరాజ్ వద్దు అనే దానిని. కాని ప్రజలందరికి సహకారం రావాలంటే బండి సాగాలంటే అన్ని సరిగా వుండాలి, ఎద్దులు సరిగా వుండాలి, చక్రాలు సరిగా వుండాలి. నడిపించే నాయకులు సరిగా వుండాలి. ఏ ఒక్కటి లేకపోయినా కష్టమే. చక్రం పోయినా బండి కుంటుపడుతుంది, ఎద్దు పోయినా కుంటుపడుతుంది. అందుకని జాగ్రత్తగా ఆలోచించి చేయవలసిన పని. ఆడవారి విషయం. కోఆప్షన్ యిద్దరు-సమితిలో యిద్దరు-దేశములో జనాభాలో సగం కంటే ఎక్కువ మంది ఆడవారు వున్నారు. కనీసం ఒక్క కమిటీకి అయినా చైర్మన్‌కు ఆడవారిని వేశారా? జిల్లా పరిషత్తు చైర్మన్ లేడీని పొందుపర్చారా? ఒక్క మాట చెప్పారా? ఆడవారు అని చెప్పుకుంటూ పోవడం తప్ప. సుమారు 7 కమిటీలు వున్నవి. ప్రమోట్ వెల్ఫేరు కమిటీకి అయినా ఆడవారిని చైర్మెన్‌గా వేస్తే బాగుంటుంది 7 కమిటీలలో ఒక్క కమిటీకి అయినా చైర్మన్‌గా వేస్తామని చెప్పలేదు. ఆడవారు రావాలి. సహాయం చేయాలి. యిన్ని హక్కులు వున్నాయని చెబుతారు అసలు సైం వచ్చేసరికి ప్రక్కకు నెట్టుతారు. అలా కాకుండా ఒక్కొక్క సమితిలో జిల్లా పరిషత్తులో మూడు కమిటీలకు అయినా చైర్మన్‌ను ఆడవారిని వేయాలి. జిల్లా పరిషత్తులకు మాత్రం తప్పకుండా డైరక్టు ఎలక్షన్స్ పెట్టి పంచాయతీ

బోర్డు సభ్యులు లేక పంచాయతి బోర్డు మెంబర్సు అందరు ఓటు వేసేటు చూడాలి. లేకపోతే కుంపకోణం తయారు అవుతుంది ఏమి సహాయం చేయలేకపోతాం. 20 సూత్రాల పథకం అమలు చేయలేకపోతున్నాం. మీ అందరికి అనుభవం వుంది. నాకు 59 మంది అనుభవం వుంది. అక్షరాల అనుభవం వుంది. కాబట్టి ఏది చేసినా కాస్త వెనుకబడిన తరగతులవారికి సహాయం చేయాలని కోరుతూ వెంవ తీసుకుంటున్నాను. 12-20 p.m.

శ్రీ ఎన్. వెంకటరత్నం (గుంటూర్ II) :— అధ్యక్ష, ఈ పంచాయతీరాజ్ రిపోర్టు చూసాము. ఇటువంటి జాయింటు సెలక్టు కమిటీ రిపోర్టు సభముందు పెట్టే ప్పుడు ఆ కమిటీలో జరిగినటువంటి డిస్కషన్సు - కమీసం ముఖ్యమైనటువంటి సూచన లైనా పెట్టడం మంచిది. జాయింటు సెలక్టు కమిటీలో నేను కూడా మెంబరును. అందులో చాలా సలహాలు వచ్చాయి వాటి ఆధారం లేకుండా దిస్కషన్సుకో పార్టిసిపేటు చేయవలసి వస్తున్నది. ఆ సూచనలు అన్నీ ఉంటే ఈ హౌసులోని మెంబర్సుకు కూడా అవి తెలిసేవి. అన్ని సిటింగ్సు కూర్చున్నారు. ప్రెసిడెంట్సు థాంక్సు చెప్పారు. అవి ఇందులో చెప్పారు కాని ఆ దిస్కషన్సు మాత్రం ఇవ్వలేదు. మహారాష్ట్ర వెళ్లి వప్పుడు ఆ మినిస్టరుగారు ఈ మినిస్టరుగారికి థాంక్సు చెప్పారని మాత్రమే ఈ బిల్లులో ఇచ్చారు, అలాగకాకుండా ముఖ్యమైన దిస్కషన్సును పొందుపరిస్తే బాగుండేది.

ఇక ఇందులో నప్పెన్సను విషయం ఒకటి ఉంది. నప్పెన్సను అనేది తీసి వేయాలని కోరుతున్నాను. అది ఉండడంవల్ల ప్రజంచేత ఎన్నుకోబడినవారిని కించపరచినట్లుగా భావిస్తున్నాము. ఇది మనం పాస్ చేస్తే మన సోదరులను కించపరచినట్లు అవుతుందని భావిస్తున్నాము. అసలు నప్పెన్సను చేయవలసిన అవసరం కూడా లేదు. ప్రభుత్వంవారు చేసినటువంటి ఉత్తర్వులను ఆమలు చేయడం లేదనే ఉద్దేశంతో నప్పెన్సను చేయాలని పెట్టారు. కొన్ని విషయాలలో అది విజమే. ముఖ్యమంత్రిగారు పంపించిన ఉత్తర్వులను కూడా లెక్క చేయని పరిస్థితులు ఉన్నాయి. దానికి నేను చిన్న ఆమెండుమెంటును మంత్రిగారికి మవవిచేస్తున్నాను. ఈ విధంగా ఎవ్వరైతే గవర్నమెంటు ఇచ్చినటువంటి ఆర్డర్సును పర్సంచిని ఎవరైతే శాతరు చేయరో అప్పుడు కలెక్టరుగారి చేత చేయించుకునేట్లు పెడితే సరిపోతుంది.

Amendment to section 34 :

"(8) If the Government are of the opinion that the president or Vice-President of the Panchayat Samithi wilfully omitted or refused to carry out the orders of the Government for the proper working of the Panchayat Samithi or abused his position or the powers vested in him and that the further continuance of such person in office would be detrimental to the interests of the Panchayat Samithi or the inhabitants of the Block, the Government may, by order, suspend the President or Vice-President as the case may be from office for a period not exceeding three months, pending investigation into the said charges and action thereon under the foregoing provisions of the section :"

చానికి బదులు ఆ లేటర్ పోర్షను తీసివేసి

The Government may by order direct the District Collector to so implement the orders without reference to such President or Vice-President.అని కేస్తే బాగుంటుందని భావిస్తున్నాను.అప్పుడుగవర్నమెంటుఆర్డర్సును ఎవరు ఇంప్లిమెంటు చేయమని వారిని స్పెండు చేయవలసిన అవసరం రాదు. సెక్షను 84 బి లో ఒక ప్రొవిజను పెట్టారు

"Power of Government to record a finding on President or vice-President of the Panchayat Samithi.

ఈ విధంగా చేశారని ఒక ఫైండింగు రికార్డు చేసే అధికారం గవర్నమెంటు పెట్టుకున్నది దానిమీద అప్పీలుచేసే అధికారాన్ని వారు పెట్టుకున్నారు వారికి ఒక డిస్క్వాలిఫికేషను కూడా ఇచ్చారు. ఆ ఫైండింగు నిజమైతే వారు వచ్చే ఎలక్షన్సులో పాల్గొనకుండా పెట్టారు. కనుక వారు తరువాత ఎలక్షన్సులో రావడానికి అవకాశం ఉండదు కాబట్టి ఉన్నటువంటి ప్రెసిడెంటును సస్పెండు చేయడమనేది మంచి సాంప్రదాయం కాదు, పరిపాలన ప్రభుత్వం నుంచి డీసెంట్రలైజు చేసి ప్రజలచేత ఎన్నుకోబడిన నాయకులచేత చేయించాలని చేసాము, అలాగే సర్చార్జి విషయం ఉంది ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రెసిడెంటు గారు పన్నులు వసూలు చేయలేదని సర్చార్జి వేయడం అనేది బాగుండలేదు పన్నులు వసూలు చేయడానికి బిల్లు కలెక్టర్సు ఉన్నారు రెవిన్యూ వారున్నారు. వారికి ఆ పని చేయడానికి జీతాలు ఇస్తున్నారు. అది వారు చేస్తారు. దానిమీద ఆఫీసర్సును వేసి కలెక్టరు చేయమన్నప్పుడు వారు చేయలేకపోతే ప్రెసిడెంటుమీద సర్చార్జి వేయడం అనేది అగౌరవం చేయడం తప్ప ఇంకొకటి కాదు ఈ ప్రొవిజను చాలా అన్యాయం. ఇప్పుడు వసూలు చేయడమనేది ఎంత కష్టమో మనకు తెలుసు. పన్ను వసూలు చేయడానికి ప్రెసిడెంటు వెళితే ప్రజలు మీద పడతారు. వసూలు చేయకపోతే ప్రభుత్వం సర్చార్జి వేస్తున్నది. కాబట్టి ఈ ప్రొవిజను తీసివేయాలని కోరుతున్నాను ఏ చట్టం పెట్టినా, ఆమెండుమెంట్సు తెచ్చినా అమలు చేయడానికి పంచాయతీరాజ్ సిబ్బంది ఉంది. ఆ సిబ్బందియొక్క ఇబ్బందులను కూడా మనం చూడవలసిన అవసరం ఎంతైనా ఉంది. పంచాయతీరాజ్ వ్యవస్థ అటు గవర్నమెంటూ కాదు. ఇటు నాన్ గవర్నమెంటూ కాదు ఈ పంచాయతీరాజ్ వ్యవస్థ మగ, ఆడ కాకుండా ఉంది. గవర్నమెంటు సర్వెంట్సు వీరిని లెక్క చేయరు ఈ పంచాయతీరాజ్ ఉద్యోగస్థులు బృహస్పతి దశలో ఉన్నారు. కాబట్టి వారి యోగక్షేమాలు చూడవలసిన అవసరం ఉంది. ఇది వాడుకొనిపోయే డిపార్టుమెంటుగా ఉంది. ఇప్పుడు బి.డి.ఓలు ఉన్నారు. రెవిన్యూ డిపార్టుమెంటునుంచి వారు వస్తున్నారు. వారు ప్రమోషన్సు వస్తున్నాయని ఇక్కడకు వస్తున్నారు. రెవిన్యూ డిపార్టుమెంటులో మరల ప్రమోషన్సు వస్తే అక్కడికి వెళ్ళిపోతున్నారు. 1965 నుంచి వచ్చి పనిచేస్తున్నవారిని అప్షన్సు అడిగితే అప్షన్సు ఇవ్వడం లేదు. మంత్రిగారు సెపరేట్ క్యాడర్ వేస్తామని అన్నారు. కాని అది ఇంతవరకు అమలులోకి రాలేదు, తాలూకాలను కోఆర్డినేషన్

చేయబోతున్నాము. అప్పుడు కొన్ని పంచాయితీలు, కొన్ని సమితులు పోతాయి. ఈ సందర్భంలో మనకు రిట్రెంచిమెంటు ప్రొవిజన్ ఉన్నది. అది దృష్టిలో పెట్టుకొని వారికి రిట్రెంచిమెంటు రాకుండా వారి సర్వీసెస్ ప్రొటెక్టు చేయవలసిన అవసరం ఉంది.

జిల్లా పరిషత్తులకు డైరక్టు ఎలక్షన్సు పెట్టలేదు పంచాయతీలకు, సమితులకు డైరక్టు ఎలక్షన్సు పెట్టి జిల్లా పరిషత్తులకు ఎందుకు డైరక్టు ఎలక్షన్సు పెట్టడం లేదో తెలియకుండా ఉంది. డైరక్టుగా పెట్టడానికి ఎందుకు భయపడుతున్నారో తెలియదు. వారికి ఒక రకమైన భయం ఉంది. జిల్లాలో ప్రజలచేత ఎన్నుకున్న మనిషి మా మాట వింటారా అనే భయం మన ప్రభుత్వానికి ఉందనిపిస్తున్నది. ఎలక్షన్సులో పర్సంచికి ఒక ఓటు, సమితి ప్రెసిడెంటుకు ఒక ఓటు ఇస్తున్నాము. అలాగే జిల్లా పరిషత్తు చైర్మన్‌ను కూడా ఎన్నుకోవచ్చు. దానివల్ల ఎక్కువ ఖర్చు ఏమీ కాదు. ఎక్కువ గుమాస్తాలను వేయవలసిన అవసరం లేదు, ఎక్కువ పెట్టెలు పెట్టవలసిన అవసరం లేదు. ఒక పాలసీ చేసినప్పుడు అది క్రిందినుంచి పైవరకు ఒకే రకంగా ఉండాలి. ఆ పాలసీనుంచి జిల్లా పరిషత్తును ఎందుకు ఔట్ ఆఫ్ అయించారో అర్థం కావడం లేదు. కాబట్టి ఆ సూచనను కూడా గమనించాలని కోరుతున్నాను. పంచాయతీ రాజ్‌కు ఒక డైరక్టరేట్‌ను పెట్టాలని కూడా సూచిస్తున్నాను. ఇంతవరకు ఫండ్సు గురించి కొంతమంది మిత్రులు చెప్పారు. ఏ పంచాయతీ ఏరియాలో ఎంత డబ్బు అయితే వస్తుందో ఆ డబ్బు అంతా ఆ పంచాయతీలదే అనే విశ్వాసం చేయాలి. ఆ ఏరియాకు చేస్తున్నటువంటి సర్వీసెస్‌కు తీసుకుని మిగిలినది ఆ పంచాయతీలకే ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

12-30 p. m

శ్రీ కె. రంగదాస్ (కొల్లాపూర్):- అధ్యక్ష, పంచాయితీరాజ్ మంత్రిగారు మన ముందు యీ రోజు రెండు ప్రధానమైన బిల్లులు ప్రవేశపెట్టారు. అవి గ్రామపంచాయితీలకు సంబంధించింది ఒకటి. పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులకు సంబంధించింది మరొకటి. మరి యీ రెండింటిని కూడా చర్చించి రెండు రోజులలో ముగించుకొని మూడవ రోజు దానిని యాక్ట్ చేయాలనే ఉద్దేశ్యంతో మన ముందు ప్రవేశపెట్టారు. ఇది గ్రామ పంచాయితీ బిల్లుకు సంబంధించిన విషయం అని మనము ఆలోచించినప్పుడు 29, 332 గ్రామాలకు సంబంధించి 15,220 గ్రామ పంచాయతీలకు సంబంధించిన వ్యవహారం యిది. దీనిని జాయింట్ సెలక్టు కమిటీలోని మెంబర్స్ చాలా అమూల్యమైన అనేక విధాల కమిటీలో చర్చించి నిర్ణయాలకు వచ్చిన తర్వాత కూడా చిట్టచివరకు కొన్ని నిర్ణయాలు మార్చవలసిన అగత్యం యెందుకు వచ్చింది చెప్పవలసివుంది. జాయింట్ సెలక్టు కమిటీ మీటింగులో సభ్యులు దాదాపు మెజారిటీ అభిప్రాయం యిచ్చి నమ దానిని ఖాతరు చేయకుండా ఒకరిద్దరు మంత్రులు, ప్రధానంగా ముఖ్యమంత్రి గారు చెప్పే విషయాలను యిందులో క్రోడీకరించవేసి దీనిని యాక్టు చేయాలనే ఉద్దేశ్యం కలిగి ఉండడం అంత మంచిది కాదు. దాదాపు శాసనసభలో ఉన్నటువంటి సభ్యులు యెవరైతే మాట్లాడేరో వారందరూ కూడా యెన్నికలకు సంబంధించి గ్రామ పంచాయితీలకు యే రీతిగా అయితే డైరక్ట్ ఎలక్షన్ ఉండడానికి యేకగ్రీవంగా ఆమోదించారో అవిధంగానే జిల్లా పరిషత్తులకు కూడా డైరక్ట్ ఎలక్షన్స్ ఉండాలని యేకగ్రీవంగా

చెప్పారు. దీనిని ఆలా జరగకుండా పాత పద్ధతిలోనే జరగాలని మంత్రి గారు బిల్లులో పెట్టారు. ఈ బిల్లులో చూపెట్టిన ఆంశం తప్ప అని యీ హవుస్ లోని సభ్యులందరూ బాధపడినప్పుడు మంత్రిగారు దీనిని మార్చడానికి సవరణ తీసుకురావడం చాలా యోగ్యమైన విషయం. అట్లా కాకుండా మేము యేదో చేశాము దీనికి తిరుగులేదని మొండిగా దీనిని తీసుకువస్తామంటే మంచిది కాదు చేయ కూడదని మనవి చేస్తున్నాను ఇంతకు ముందు పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు రద్దుకాకముందు ఆ విషయాలు వారి దృష్టికి రాకపోయినా అవి రద్దయిన తర్వాత యింకా వారికి బాగా అర్థం అవుతూనే ఉంది. ఏ స్పెషల్ ఆఫీసరును అయితే యీ గ్రామ పంచాయితీలకు పెద్దదిగా నిర్ణయించారో కలక్టర్లకు పూర్తి అధికారాలు జిల్లా పరిషత్తులకు సంబంధించి యిచ్చారో యిచ్చినదాని పైన ప్రతిరోజూ గ్రామ పంచాయితి సర్పంచ్‌లను గొర్రెలమందలను నరికినట్లుగా వరకడం గ్రామ పంచాయితీలను రద్దు చేయడం యీ విధంగా వస్తే పాపం కరువు మయులు కొట్టి మన పంచాయితీ రాజ్ మంత్రిగారు ప్రతి రోజూ సేలు వేయవలసిన పరిస్థితి యేర్పడింది. మరి ఆ సేలు వేస్తూ ఉంటే ఆగుతున్నాయా అంటే కొట్టుకుపోతున్నాయి. మరి ముఖ్యమంత్రిగారి దగ్గరకు యెవరైనా గట్టిగా యిన్‌ప్లయన్స్ చేస్తే యిది వీలులేదండి పంచాయితీ మినిష్టరుగారు దానిమీద స్టే వేసారు అచ్చిరంగా దీనిని రద్దు చేయాలంటే అది కూడా పోతుంది పాపం. ఈ పరిస్థితికి పబ్లిక్ బిల్ అయిపోయే పరిస్థితులు వచ్చినప్పుడు గ్రామ పంచాయితీ సర్పంచ్‌లు విషయంలో కాస్త జాలికలిగి వారి ప్రతిష్టలు కనీసం సమితులు, జిల్లా పరిషత్తులకు ఉన్నటువంటి గౌరవం కలుగజేయాలని అనుకుంటున్నారు కాని మంత్రిగారు యెందుకు నిస్సహాయులుగా ఉండిపోతున్నారో ఆర్థం కావడంలేదు. నిజంగా వారు దేశంలో బ్రహ్మాండమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నామని అనుకుంటారు, వారు గంభీరమైన ఉపన్యాసము చేసామని ప్రజలు విన్నారని, మంచి చట్టాలు చేసామని అనుకుంటారు, కాని వారు చేసిన క్రిందటి చట్టాలు కంటే యీ చట్టాలు దిగజారి పోయాయని ప్రజలు యేమి అనుకుంటారో మంత్రిగారికి తెలియదు కాని వారు చేసిన చట్టాలలో యిది చాలా మంచిది దీనిని హర్షించి పార్లమెంటు ఎలక్షన్ ముందు యీ ఎక్షన్ సందర్భంలో జరిపిస్తామని అంటున్నారు ఆ విధంగా జరిపిస్తే చాలా బాగుంటుంది. మంత్రిగారు తప్పకుండా జరిపిస్తారని అనుకుంటున్నాను మన గ్రామ పంచాయితీలు ఆర్థికంగా యితర రాష్ట్రాలతో పోల్చి చూస్తే యెంత వెనుకబడి ఉన్నాయో మన మంత్రిగారికి తెలియకపోదు. నిజంగా మన రాష్ట్రంలో యీ గ్రామ పంచాయితీలు, యీ ప్రజాస్వామ్య వ్యవస్థ మనము సక్రమంగా నిర్వహించుకుంటున్నామని చెప్పుకోవడానికి పిగ్గుపడాలి. ఏదో తలసరి 25 పైసలు గ్రామ పంచాయితీలకు గ్రాంటుగా మీరు యిస్తే ఆ గ్రాంటు అధికారులకు లంచాలు యివ్వడానికే సరిపోదు. ఆడిటర్ అనే మొగుడు వస్తాడు వానికి తగిన రూపాయలు యిస్తేనేకాని ఆతను ఎర్రి పెన్సిలుతో టిక్కులు పెట్టరు లేకపోతే. ఎక్కడయినా క్వ్రీలు పెడితే డి ఎల్.పి.ఓ. ఒకడు తయారవుతాడు. ఆ డి ఎల్.పి.ఓ. వ్యవహారం వచ్చేస్సటికి అతనికి 50,100 రూ.లు చాలవు 500 రూ.లు కంటే తక్కువ తీసుకోడు.

ఆ పెట్టి దాని పైకి పోదాము అంటే పి: ఓ. మహానుభావుడు యిప్పుడే రిమూవ్ చేస్తాను చాలా జాగ్రత్తగా ఉండాలి అని 1000 రూ. లు ఎక్కువ తీసుకోరు. ఏదో వర్క్స్ తీసుకుంటారు దానికి 50 రూ.లు ఖర్చు కాలం ది 25 రూ.లు ఖర్చుపెట్టి చెక్ మేజర్స్, పస్ను మసానం సూపర్‌వైజర్స్ వాళ్ళది వాళ్ళు తీసుకొని 100 రూ.లు పని జరుగవలసి ఉంటే 50 రూ.లు పనే జరుగుతోంది. ఈ రోజు పర్సంటేజ్‌లు వ్యవస్థ ఎట్లా ఉంది అంటే యెవరో పెద్దవాళ్ళకు తీసుకొని వెడితేనే కాని నమితి ప్రసిడెంట్లు వినరు, జిల్లా పరిషత్తు చైర్మన్లు వినరు. మంత్రిగారు విచారించరు మనము యెప్పుడయినా కాస్ సట్యుయేషన్ ఉంది మనము మంత్రిగారి దగ్గరకు పోయినప్పుడు రంగదాస్‌గారూ కూర్చోండి అంటారు. కాని సర్పంచ్ విషయంలో వారు నమితులకు కాని, జిల్లా పరిషత్తులకు గాని పెద్దవాళ్ళను తీసుకొని వెడితే గాని వారికి తగిన గౌరవం ఉండే పరిస్థితి లేకుండా ఉంది. 12-40 p.m.
ఈ పరిస్థితులలో గ్రామ పంచాయతీలు గట్టిగా పనిచేయాలంటే వాళ్ళకు ఆర్థికంగా సౌష్టవంగా ఉండేట్లు ప్రయత్నం చేయాలి. మనం ఒక దాంట్లో పెయిల్ అయి పోయాము. దాని గురించి మాట్లాడటం దండుగ పైము వృథా, ఏ లంచగొండితనాన్ని నిర్మూలించాలని అనుకున్నామో ఆ లంచగొండితనం మనం నిర్మూలించలేము అన్న సంగతి అర్థం అయిపోయింది. ప్రతిరోజూ జరుగుతున్న వ్యవహారం. ఈ రోజు జరుగుతున్న ఎలక్షన్‌లోకూడా లక్షలు ఎగిరిపోయాయి. ఈ పరిస్థితిలో దాన్ని ఎలా అరికట్టుతాం. ఎట్లా నిర్మూలిస్తాం ? ఈ పరిస్థితి ఇట్లా వుండగా కనీసం ఈ గ్రామ పంచాయతీలకు కాస్త ఆర్థిక స్థోమత ఉండేట్లు మనం గ్రాంటులు పంచాలి. అస్సాంలో లాండ్ రెవిన్యూలో 33 శాతం పంచాయతీలకు యిచ్చారు. లాండ్ సెస్సు నూరు శాతం ఇచ్చారు. మైసూరులో 40 శాతం లాండ్ రెవిన్యూ యిచ్చారు. రాజస్థానులో 20 శాతం యిచ్చారు. మనం ఏమి యిస్తున్నాము ? మనం యిస్తున్నది జూటు వస్త్రం బదులు. జూట్ గ్రాంటు క్రింద 2.5 పర్సంటేజీలు మాత్రం ఇస్తున్నాము. మహారాష్ట్రలో 70 శాతం లాండ్ రెవిన్యూ జిల్లా పరిషత్తు, పంచాయతీలకు కలిపి యిస్తున్నారు గుజరాతులో 10 శాతం ఇస్తున్నారు. ఈ రకంగా ఇతర రాష్ట్రాలు వాటిని పటిష్టం చేయడానికి అవకాశం కల్పించారు. మేము ఈ వ్యవస్థను బాగుచేస్తామని వారు ముందుకు పోతూవున్న పరిస్థితులలో మనం ఈ రద్దు విషయంలో బ్రహ్మాండంగా మన మంత్రిగారు తమ బిల్లులో ఏమి పెట్టుకున్నారంటే 25 పైసలకు బదులు నూరు పైసలు ఇస్తామంటున్నారు. ఈ నూరు పైసలతో ఆ గ్రామ పంచాయతీలు బాగుపడేది ఏమి ఉంది ? సక్రమముగా పని చేసేది ఏమి వుంది ? ఈ పరిస్థితిలో ఉన్నప్పుడు నిజంగా గ్రామపంచాయతీలకు ఉన్న వనరులు పంచుకొనడానికి, అవి గట్టిగా ప్రయత్నం చేసిన సందర్భంలోకూడా వాటిని ప్రభుత్వం దెబ్బకొడుతూవుంది ఉదాహరణకు పెద్దేర్ల గ్రామపంచాయతీ తన పీరియాలో ఉన్నటువంటి, తన అధికారంలో ఉన్నటువంటి ఒకస్థలాన్ని 10, 11 ప్లాట్లు వేసి విక్రయిస్తే 5 లక్షల చిల్లర మొత్తం వచ్చాయి. అటువంటి ప్లాట్లు మార్కెట్లు తీయటికి కావాలని పట్టుబట్టి దానిని ఏ విధంగా అయినా వరే రద్దు చేయాలనే ప్రభుత్వం ఉద్దేశపడింది. కోర్టువరకు వెడితే కోర్టుకూడా ప్రభుత్వానికి వ్యతిరేకమైన తీర్మానం యిచ్చింది. ఇచ్చివ్వటికి కూడా వీలుకాదు అంటోంది ప్రభుత్వం. గ్రామ పంచాయతీలకు మీరు ఇవ్వలేకపోయినా

ఆవి తిమకు ఉన్న వారులలో రూల్సుకు విరుద్ధంకాని పద్ధతులలో 5 లక్షల పైచిలుకు దిబ్బు సు పా చిన సిస్థితిలో ఆ గ్రామాన్ని బాగు చేసుకోవడానికి దాన్ని వినియోగ పరిచుయనే పరిస్థితిలో దాన్ని అట్లా చేయడానికి వీలులేదు అన్నారు. ఏ వ రిస్థితిలో కూడా ఏ వ్యక్తి, ఏ లీడరుగాని, ఏ అధికారిగాని చూచినట్లయితే మార్కెటు యార్డుకు అది నష్టం అయ్యేది కాదు, కష్టం కలిగించేది కాదు. ఏ పరిస్థితులలో ఆటువంటి దానికి కూడా గ్రామ పంచాయితీలకు దక్కకుండా చేస్తున్నారు. ఇది చాలా విచిత్రమైన విషయం. అంతేకాదు, ఆ గ్రామ పంచాయితీని కలక్టరు ఈ మధ్యనే సమూలంగా కూట పట్టించారు. దాన్ని రద్దుచేశారు. ఎందుకు చేసారంటే ఈ గ్రామ పంచాయితీ ఏర్పడేముందు ఆ గ్రామ పంచాయితీ కొంత స్థలాన్ని వీధులకు గుడిసెలకు దబ్బుతీసుకోకుండా ఇచ్చారట ఆ నేరం నర్ పంచ్ మీద పెట్టిచేసింది నేను కాదు, కుయ్యో మొర్రో, నా మీటిచేసింది కాదు, నాకంటె ముందు వున్న ఎక్జిక్యూటివ్ ఆఫీసరు చేసాడు, దాన్ని తీసుకివచ్చి నాకు ఎందుకు రుద్దుతారని వకీళ్ళను పెట్టుకుని మొత్తుకుంటే కూడా సమూలంగా బాడీ బాడీనే రద్దుచేశాడు. ఎవరికి చెప్పుకోవాలి. గ్రామ పంచాయితీలు కేవలం మీ అదుపాజ్ఞలలో ఉండి, మీరు చెప్పిన ప్రకారం పనిచేస్తేనే, మీరు చెప్పిన ప్రకారం నిర్వహిస్తేనే వుండాలి అనుకుంటే ఈ ఎలక్షన్లు ఎందుకు? మీరు కోఆపరేటివ్ సొసైటీస్‌కు, మార్కెటు కమిటీస్‌కు. నామినేట్ చేసే పద్ధతిలోనే. గ్రామపంచాయితీ కు కూడా ఏర్పరచుకుంటే మీ ఇష్టంవచ్చి వంతకాలం ఉంచవచ్చు. ఇష్టం లేనప్పుడు తొలగించవచ్చు. అట్లా కానట్లయితే నిజంగా ఆ గ్రామ పంచాయితీల ప్రతిపత్తి పెంచడానికి మీరు ప్రయత్నంచేయాలి. మనం చేసే చట్టాలలో ఆ చట్టాలకు మనమే వ్యతిరేకంగా పోయినట్లయితే భావి భారత పౌరులు, మన పిల్లలు ఏమి అనుకుంటారు? కొంచెమైనా సాధ్యమైనంతవరకు మన చట్టాలను మనం గౌరవించాలికాని కోపం మీద మనం తృణీకరించ ప్రయత్నం చేయడం భావ్యం కాదు. ఒకప్పుడు గ్రామ పంచాయితీ ఏరియాలో వున్న పోరంబోకులు, గైరానులు, గావుటానులు మీద వాటికి అధికారం వుండేది. ఇప్పుడు అవి పోయాయి. గావుటానులలో కూడా గ్రామ పంచాయితీ వాళ్ళు ఎవరికైనా ఇళ్ళు కట్టుకోవానికి స్థలాలు మంజూరు చేసి ఇచ్చినట్లయితే డి.పి.వో గారికి కరుణకలగని పరిస్థితిలో డి.ఇ.ఓ. గారు ఒక ఛార్జి ఇచ్చేసి కలెక్టరుగారి అనుమతి లేకుండా నువ్వు ఎట్లా యిచ్చావు అని ఈ రీతిగా తోక్కికోసే పద్ధతిలో తేల్చేస్తున్నారు నిజంగా ఏదైనా పొరపాటు జరిగివుంటే ఎక్స్‌ప్లనేషన్ కాల్‌ఫర్ చేసి భవిష్యత్తులో ఇటువంటిది జరుక్కుండా చూడాల్సిన బాధ్యత వీరి అని తెలియచెప్పేందుకు ఏ అధికారి కూడా పూనుకోవడం లేదు అంటే అది చాలా విచారకరమైన విషయం. బి.ఎల్.పి.ఓ.లో, డి.ఇ.ఓ.వో వాళ్ళు దిక్కేదున్నగా వ్యవహరిస్తుంటే కలక్టరుగారి దగ్గరకు అలాంటి పైల్స్ పోతే పనిచేందు చేస్తారు. రద్దు చేస్తారు. సంతకాలుచేసి పంపిస్తూనే ఉంటారు ప్రతిరోజూ ఈ రకంగా జరుగుతూంటే మంత్రిగారు, ముఖ్యమంత్రిగారో శోక్యం చేసుకుని చేస్తూ వుండాలంటే ఈ చిన్న చిన్న వ్యవహారాలు కూడా ప్రభుత్వం దృష్టికి ప్రతిరోజూ రావలసిన పరిస్థితి ఏర్పడిందంటే ఇంతకంటే దుస్థితికరమైన విషయం మరొకటి ఉండదు.గ్రామ పంచాయితీ ఏరియాలో ఉన్న గావుటాములో అయినా వాటికి సంపూర్ణ అధికారం ఉండేట్లు స్థలం మంజూరుచేసే అధికారం ఉండేట్లు ఈ

ఈబిల్లులో ప్రతిపాదించడం జరిగింది, దీని మీద మాట్లాడటానికి పెద్ద పేజీలు కోరుతున్నాను. ఫలవృక్షాలు ప్రత్యేకించారు చింతచెట్లు ఉంటాయి. గ్రామాలలో గాని, పొరంబోకులోగాని చింతచెట్లు 1, 2 సంవత్సరాలు జీవో ద్వారా గ్రామ పంచాయితీలు ఆక్షను చేసుకుని లాభపడతాయి. ఎక్కడైనా ఫారెస్టు ఏరియాకు దగ్గరలో ఉన్న గ్రామాలు ఉన్నట్లయితే ఫారెస్టువాళ్ళు ఆక్షను చేసుకుంటున్నారు. ఫారెస్టువారు సమీపంగా ఉంది కాబట్టి రిజర్వుఫారెస్టులో చింతచెట్లు స్వేచ్ఛగా ఆ ఫారెస్టు డిపార్టుమెంటు ఆక్షను చేసుకోవడానికి అధికారం ఇచ్చారు. ఇది ఎంత ఘోరమైన విషయం ఈ ఫలవృక్షాలు మాకొద్దు, చింత, గ్రామాలకు ఉన్నవారిని గ్రామ పంచాయితీలకు అధికారం ఇస్తాము, దాని ద్వారా డబ్బు ఇస్తాము ఈ ప్రభుత్వమే వాటి వస్తువ్ను వనరులను లుప్తంచేసి ప్రభుత్వానికి నాలుగు కాసులు పోట్లు ప్రయత్నం చేస్తున్నారు. దాకపోతే మునిగిపోయింది ఏమి వుంది. కాబట్టి గ్రామ పంచాయితీ బలంలో గైరానుగావుతాను. పొరంబోకులుగాని, ఫలవృక్షాలు ఏమి ఉన్నాసరే గ్రామపంచాయితీలకే చెందాలి. గ్రామ పంచాయితీలు వాడుకోవడానికి దానిని దూరంలో కాకపోయినా రూల్స్‌లో అయినా ఎప్పటికంటా కర్చి చేయవలసిందిగా నేను కోరుతున్నాను. గ్రామ పంచాయితీలు ఒక బిల్లు కలెక్టరును లేదా ఒక క్లార్కును అపాయింట్ చేసుకోవాలంటే ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజికి వ్రాయాలని దాని ద్వారా పిచ్చిన వారినే తీసుకోవాలని కూడా నియమం పెట్టారు. దానిద్వారా వచ్చిన వారిని నియమించుకునే అధికారం పంచాయితీకి ఇచ్చినప్పుడు మళ్లీ డి. పి ఓ యొక్క గాని, కలెక్టర్ యొక్క గాని కన్ ఫర్ మేషన్ వుండవలసిన అవసరం లేదు ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజి ద్వారా రాని వాళ్ళను యించుకుముందు, దాదాపు రెండు 12-50 p. m
సంవత్సరాల క్రితం ఉద్యోగస్థులను తీసుకొన్న పరిస్థితులలో ఆలాంటి వారిని తొలగించకూడదని ప్రభుత్వం జీ. ఓ పాస్ చేసినది కాని మన ప్రభుత్వం ఆ జీ. ఓ ను పాటించడం లేదు. ఆ జీ ఓ ను పాటించకుండా ఆలాంటి ఉద్యోగస్థులను తొలగించి గ్రామ పంచాయితీ సర్పంచి ను చి ఎక్స్‌ప్లనేషన్ కాల్ పర్ చేస్తున్నారు. యిన్ని సంవత్సరాల క్రితం చేసినది మీ అప్రూవల్‌కు పంపించాము, కలెక్టరుగారికి పంపించాము. వారు అంగీకరించారు. ఈనాడు వారిని తొలగించడం మంచిది కాదని మొరపెట్టుకొన్నా ఏనకుండా మీరు రిప్పు చేశారు కాబట్టి తొలగిస్తున్నాము" అని అంటున్నారు ఈ ప్రభుత్వ జీ. ఓ. లను కాదు చేయనటువంటి ఈ అధికారులను మీరు ఎందుకు విచారించకూడదు అని అడుగుతున్నాను ఒక్కొక్క సర్పంచ్ రిమూవల్ అయినప్పుడు కొన్ని వేల రూపాయలు ఖర్చు కావలసిన అవసరం వచ్చినది. ముందు ముందు ఎవరైనా గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా రావడానికి ముందుకు వస్తారా అని ఆలోచించాలి. గ్రామ పంచాయితీ సర్పంచ్ ప్రజలచేత ఎన్నుకోబడినవాడై ఉండి వేలకు వేలు డబ్బు ఖర్చు చేసుకొని ఆ పదవిని నిలుపుకోవే దుస్థితి మీకెవరు తెస్తున్నారు. అది చాలా బాధాకరమైన విషయము. ప్రభుత్వ జీ. ఓ. ప్రకారంగా ఎప్పుడైతే గౌరవించబడదో, ఏ అధికారులు అయితే వాటికి వ్యతిరేకంగా చేస్తారో వాళ్ళమీద చర్య తీసుకోవలసిన బాధ్యత యున్నది. దీనికొరకు ప్రత్యేకంగా జెజిజెడ్ ఆఫీసర్‌ను నియమించి ఇలాంటి వారిమీద కఠినమైన చర్యలు తీసుకోవడం అవసరమని మనవి చేస్తున్నాను.

నో కాన్‌ఫిడెన్స్ మోషన్ తీసివేసి సస్పెన్షన్ అని పెట్టారు సస్పెన్షన్ అనేది మన మంత్రిగారికి చాల గౌరవప్రదంగా తోచినది నో కాన్‌ఫిడెన్స్ మోషన్ అనేది చాల చెడుగా తోచినది. బోర్డుతో ఎన్నుకోబడిన మెంబర్స్. ఆ మెంబర్స్ చేత నో కాన్‌ఫిడెన్స్ మోషన్ పెట్టి తొలగించడమా, తొలగించకుండా ఉండడమా అనేది సరిగా ఉంటుంది. శాసనసభ్యులమీద నో కాన్‌ఫిడెన్స్ మోషన్ ఉండదు గదా? అలాగే వీరిమీద నో కాన్‌ఫిడెన్స్ మోషన్ పెట్టడం బాగా ఉండదు కాబట్టి ప్రత్యామ్నాయంగా సస్పెన్షన్ అని ఏర్పరిచినాము అన్నారు. గుజరాత్ పంచాయితి యాక్టులూ పై అక్కడ కూడ ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచ్‌లు ఉన్నారు. 3/4 ఆఫ్ ది మెంబర్స్ ఆఫ్ దిబిబి నో కాన్‌ఫిడెన్స్ మోషన్ పెట్టడానికి అవకాశం యున్నది. అలాగే రెండు మూడు రాష్ట్రాలలో ఉన్నాయి. నో కాన్‌ఫిడెన్స్ మోషన్ పెట్టడం మంచిగాని సస్పెన్షన్ ని పెట్టడం మంచిది కాదు ఈ సస్పెన్షన్ అనే దానిని తొలగించి 3/4, 3/5 మెంబర్స్ ఆఫ్ ది కమిటి ఒకచేత నో కాన్‌ఫిడెన్స్ మోషను మూవ్ చేయవచ్చు నని పెడితే బాగా ఉంటుందేమో పునరాలోచించి ప్రభుత్వం తానే అమెండ్‌మెంట్ తీసుకురావలసిందిగా కోరుతున్నాను.

గ్రామ పంచాయితీలు ప్రతి సంవత్సరం తమ బడ్జెట్‌లు వ్రాసుకుంటాయి. బడ్జెటులు వ్రాసుకొని పంచాయితీ సమితి ముందుకు పంపిస్తాయి. సమితి ముందుకు పంపించిన తరువాత ఏ ఐటమ్ కొరకు డబ్బు కేటాయించుకుంటారో ఆ డబ్బును ఆ గ్రామ పంచాయితీలు సక్రమంగా ఉపయోగించుకొనే అవకాశం ఉండాలి సమితిలో అవి ప్రవేశపెడితే మంజూరు అయిన తరువాత మళ్లీ వాటిని ఆక్షేపించే అధికారం ఏ అధికారికి సాధారణంగా ఉండదు. బడ్జెట్‌లో శాంక్షన్ ఆయిన వాటి విషయంలో కూడ ఆక్షేపణలు వైలుదేర తీసి మా అనుమతి పొందకుండా చేశారు కాబట్టి మీ మీద ఎందుకు చర్య తీసుకోకూడదని లెటర్ ప్రతిరోజు గ్రామ పంచాయితీలకు వస్తూ ఉంటే వారు ఏమి చెప్పుకోవాలి. వారు ఎన్ని సమాధానాలు చెప్పినా వినే వాడు లేకుండా పోతున్నారు. ప్రభుత్వం ఆ అధికారుల మీద ఏ మాత్రం చర్య తీసుకోకుండా ఉండడం లంచగొండితనానికి బాగా అలవాటు అయిపోయినందువల్ల తమకు అధికారం లేని అంశాలలో కూడ అధికారం తీసుకుంటూ ఎక్స్‌ప్లనేషన్స్ అడుగుతూ మొత్తం వాటిని రద్దు చేసే ఉద్దేశ్యం వారు చేస్తున్నారు కాబట్టి అలాంటి చర్యలు ఏమి చేయకుండా గ్రామ పంచాయితీల గౌరవప్రపత్తులు కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద యున్నది కనుక ప్రభుత్వం అధికారులకు కఠినమైన ఆదేశాలు యివ్వవలసినదిగా కోరుతున్నాను సమితులు జిల్లాపరిషత్‌లలో వాటికి సంబంధిన విషయాలు చర్చించేటప్పుడు పంచాయితీ సమితులు గాని, జిల్లా పరిషత్‌లలో గాని ప్రెసిడెంట్‌గా, చైర్మన్‌గా, తుదకు స్టాండింగ్ కమిటి చైర్మన్‌లుగా కూడ రెజిస్లెటర్స్ చేయకూడదని మంత్రిగారు మన బిల్లులో పెట్టారు. ఇది చాల విచారకరమైన విషయం అని చెప్పకతప్పదు. కాయింట్ సెలక్టు కమిటి ముందు చర్చలు జరిపినప్పుడు ఈ విషయంలో ఏ ఒక్క సభ్యుడు కూడ దీనిని అంగీకరించలేదు. పాత యాక్టు, 1954 లో తయారు చేసిన యాక్టు, ఈ నాటివరకు అమలులో ఉన్నదో, ఆ యాక్టులో కూడ రెజిస్లేటర్స్ కంటెస్టెడ్

చేయవచ్చునని యున్నది. 15 రోజులలో తన యిష్టం వచ్చిన పదవిలో ఉంటూ రెండవ పదవికి రాజీనామా యిచ్చే అవకాశం కల్పించారు. మన మంత్రిగారు ప్రవేశ పెట్టిన చిత్తు బిల్లులో కూడ దానిని ఉంచారు జాయింట్ సెలక్టు కమిటీ ముందుకు వచ్చినప్పుడు మారి పోయింది. జాయింట్ సెలక్టు కమిటీలో జాయింట్ సెలక్టు కమిటి మెంబర్స్ అంతా ఖచ్చితంగా ఉండాలని చెప్పారు. మంత్రిగారు దానిని ఎందుకు సడలించవలసిన పరిస్థితి ఏర్పడింది ఆ సడలింపు ద్వారా శాసనసభ్యులకు చాల గౌరవం యిచ్చామని వారు అనుకుంటున్నారు గాని యిన్‌డైరక్టుగా వారిని అగౌరవ పరుస్తున్నారని నేను అంటున్నాను. పాత చట్టంలో కూడ వారికి అవకాశం యిచ్చారు. మీరు ప్రవేశపెట్టిన బిల్లులో అవకాశం కల్పించి జాయింట్ సెలక్టు కమిటి వ్యవహారంలో వచ్చిన బిల్లులో ఆ అధికారం లేకుండా చేశారు అంటే యిది దారుణమైన విషయంగా మంత్రిగారు ఆలోచించాలి. స్టాండింగ్ కమిటి చైర్మన్‌లుగా కూడ వీరు పోటీచేసే అర్హత లేకుండా చేశారు. అసలు వీరిని ఎందుకు ఉంచాలి. జిల్లా పరిషత్తులలో గాని పంచాయితి సమితిలలో గాని మీకు అవసరం ఉన్న వోట్స్ చేయించుకోడానికి ఉపయోగించుకుంటున్నారు. శాసనసభ్యులను రాజ్యసభ ఎన్నికలలో, కౌన్సిల్ ఎలక్షన్స్‌లో వోటర్స్‌గా ఉంచుకుంటే అర్థం ఉన్నది గాని జిల్లా పరిషత్‌లో పంచాయితి సమితులలో వోట్లు వేయించుకోడానికి మాత్రమేవారిని మెంబర్స్‌గా అంగీకరిస్తున్నారని నేను అనుకుంటున్నాను. సమితి ప్రెసిడెంట్‌గా గాని, జిల్లా పరిషత్ చైర్మన్‌గా స్టాండింగ్ కమిటి చైర్మన్‌గా లెజిస్లేటర్స్ ఉండకూడదని అంటే ఈ బిల్లులో పెట్టిన ప్రకారంగా చట్టం చేయాలి అనుకుంటే శాసనసభ్యులను మెంబర్స్‌గా కూడ ఉంచకుండా చేయడం మంచిదని చెపుతున్నాను. ఈ రోజు మాట్లాడిన గౌరవసభ్యులు, నిన్న మాట్లాడిన సభ్యులు అందరు విమర్శించారు. ఖచ్చితంగా వారికి అవకాశం ఉండాలని కోరారు. ఆ విధంగా అమెండ్‌మెంట్ తీసుకువచ్చి వారిని మన్నించడం అయినా చేయాలి లేదా దీనిలో ఉన్న ప్రకారం చేయాలి అనుకుంటే మెంబర్‌షిప్ కూడ తీసివేస్తే ఒక విధంగా వారిని గౌరవించినవారు అవుతారని మనవి చేస్తున్నాను. వెంగళరావుగారు చాల అనుభజ్ఞులు. వారి అనుభవాన్నిబట్టి అనాటి ముఖ్యమంత్రిగారు వెంగళరావు కమిటి వేసి దానికి వెంగళరావుగారిని చైర్మన్ చేసి రిపోర్టు యివ్వమంటే జాగ్రత్తగా విచారించిన తరువాత ఒక రిపోర్టు పెట్టారు. అది వెంగళరావు రిపోర్టు అయింది. ఇప్పుడు వెంగళరావుగారు చీఫ్ మినిస్టర్. వెంగళరావుగారి రిపోర్టును లక్ష్మణదాసుగారు గౌరవించాలి. వెంగళరావుగారి రిపోర్టుమ చీఫ్ మినిస్టరుగా ఉన్న వెంగళరావుగారు వ్యతిరేకిస్తున్నారు. అది ఎంత హీనమైన విషయమో ఆలోచించాలి. తమ రిపోర్టుమ కాపీ కాదంటే ఎవరు అవుమ అవాలి? వెంగళరావుగారి కమిటి రిపోర్టులో స్పష్టంగా యున్నది.

The President Panchayat Samithi should be elected by the members of the Gram Panchayat on the same day of their election" and "Legislators should not be debarred from holding elective posts in samithis." అని వెంగళరావుగారు వ్రాశారు.

1-00 p.m.

వెంగళరావుగారు వ్రాసినవ్రాతను లక్ష్మణదాసుగారుతీసివేస్తున్నారంటే – లక్ష్మణదాసుగారే తీసివేస్తున్నారా, లేక ముఖ్యమంత్రి ఐన వెంగళరావు గారే తీసివేస్తున్నారా అనేది లక్ష్మణదాసుగారే సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను. వెంగళరావు గారి రిపోర్టుకు మచ్చ వచ్చే పద్ధతిగా మంత్రిగారు చేయకూడదని నేను ప్రార్థిస్తున్నాను. మంత్రిగారి పేరే రేపు పత్రికలలో వస్తుంది. వెంగళరావుగారి రిపోర్టును ధిక్కరించి లక్ష్మణదాసు గారు మార్పు తెచ్చారు, అందరూ సెహభాష్ అంటారని మంత్రిగారు అనుకోవద్దు. అట్లా అనుకోరు. వెంగళరావు గారు ముఖ్యమంత్రిగా ఉండగా ఆయన రిపోర్టుకు వ్యతిరేకంగా లక్ష్మణదాసు గారు చేసారంటే లక్ష్మణదాసు గారు పొరపాటు చేసారనే నా అనుకుంటారు. లేదా పరోక్షంగా ముఖ్యమంత్రి వెంగళరావు గారు చెప్పి ఆయనచేత చేయించారనైనా అనుకుంటారు. వారిద్దరివల్ల మా అందరికి అప్రతిష్ఠ వస్తుంది. ఆటువంటి పని చేయవద్దని సవినయంగా మనవిచేస్తున్నాను. ఎన్నికలలో పార్టీ సింబల్స్‌మీద పోటీ చేయకూడదని వారు కూడా అంగీకరిస్తారని అనుకుంటున్నాను. వెంగళరావు గారు తమ రిపోర్టులో చెప్పారు.

"Use of party symbol should not be permitted in election at any levels." అంత బ్రహ్మాండమైన వాక్యం ఆయన రిపోర్టులో వ్రాసినప్పుడు ఆయన ముఖ్యమంత్రిగా ఉండగా దానిని పాటిస్తారు దానికి వ్యతిరేకంగా పోరని అనుకుంటాము. భవిష్యత్తులో జరుగవలసిన నిర్ణయం కనుక ఈ మంత్రిగారు అదే పోర్టుఫోలియోలో ఎన్నికలయేవరకు ఉంటే ఈ వాక్యాన్ని పాటిస్తారని అనుకుంటాను. ముఖ్యమంత్రి గారు తమ రిపోర్టులో చెప్పిన అంశాన్ని తప్పకుండా గౌరవించాలని నేను కోరుతున్నాను. జిల్లా పరిషత్తులలో పాత యమళ్ళను తీసివేసి క్రొత్త యమళ్ళను పెడుతున్నారు వారే చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు. దీనిని బ్రహ్మాండమైన మార్పుగా మంత్రిగారు చెప్పవచ్చు. తగాదాలు పోతాయని ఆయన అనవచ్చు. తగాదాలు ఎక్కువ అవుతాయి కాని తగ్గవు. బ్లాకుకు సంబంధించి జిల్లా పరిషత్తుకు సంబంధించి అన్ని అప్పాయింట్‌మెంట్స్ ఆయన చేయాలి. బదిలీలు ఆయన చేయాలి. జిల్లా పరిషత్తుకు సంబంధించినవి, సమితులకు సంబంధించినవి బదిలీలు అన్నీ ఆయన ద్వారా జరగాలంటే ఎన్ని ఇబ్బందులు ఏర్పడతాయో ఆలోచించాలి. ఈ మధ్యనే కొన్ని బదిలీలు చేయవలసిందిగా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు, ఎవరయినా సక్రమంగా పనిచేయని వారిని చాలా కాలంగా ఒకేచోట ఉన్నవారిని బదిలీలు చేయాలని 40 శాతం మించకుండా చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఆది ఎక్కడకు కొట్టుకు పోయిందో తెలియదు. కొన్నిచోట్ల పెంట్‌వర్సంట్ బదిలీలు చేసారు. కొన్నిచోట్ల 60–80 శాతం వరకు చేసారు. రిప్రజెంటేషన్స్ వినబడవు అని ఆ ఉత్తరువులోనే వ్రాస్తారు. ముఖ్యమంత్రిగారు ఉత్తరువు వేసినా ఏ మంత్రిగారు ఉత్తరువు వేసినా చెప్పుకోడానికి అవకాశం ఉంటుంది. వారు మార్పు చేసినా చేయవచ్చు. కాని కలెక్టర్లు వేసిన ఉత్తరువులపై మాత్రం రిప్రజెంటేషన్స్ ఎలా చేయరు అని ముందే వ్రాస్తారు. ఎవరైనా వెళ్ళి చెప్పుకుంటే సస్పెన్షన్‌లో పెట్టడం సంజాయిషీ అడగడం — ఇదీ పరిస్థితి. ఇప్పుడే ఇంత మితిమేలంగా జరుగుతుంటే చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు బదిలీలు అప్పగిస్తే ఆయన కంటె ప్రధానమైన వ్యక్తి అక్కడ ఎవరూ ఉండరు.

జిల్లా పరిషత్తు చైర్మన్, సమితి ప్రెసిడెంట్ల తోక్యం ఉండదు వారి చేతిలో ఉన్న వప్పుడు తూడాపీడ్చేవారు కాదా అని అనవచ్చు. ఒక వ్యక్తి చేతిలో అధికారాలు పెట్టవద్దు. బదిలీలు చేసినప్పుడు కన్సర్న్డు స్టాండింగ్ కమిటి ముందుంచి బదిలీలు చేయాలని జీవోఇచ్చారు ఈ మధ్యనే. అది మరల గాలికి పోయింది. బదిలీలు చేయవలసివచ్చినప్పుడు కన్సర్న్డుస్టాండింగ్ కమిటీ ముందు పెట్టి చేయాలి కాని ఒక వ్యక్తికిఅధికారం ఉండకూడదు. అత్యవసర పరిస్థితులు వచ్చి ఏ వ్యక్తి ఐనా చెడ్డ పనిచేస్తే చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఒకవేళ బదిలీచేసినప్పటికి తరువాత మీటింగ్‌లో పెట్టి రాటిఫికేషన్ తీసుకోవాలి కాని అతనికే పూర్తి వ్వేచ్ఛ ఇవ్వటం మంచిది కాదని మనవిచేస్తున్నాను. గ్రామ పంచాయతీలకు, పంచాయతీ సమితులకు ప్రత్యక్ష ఎన్నికలు పెట్టడంలో మంత్రిగారు ముందుకు పోయారు కాని కొన్ని విషయాలలో ఇదివరకు ఉన్న చట్టంలోకంటె వెనుక్కుపోయారు. ప్రజాస్వామికంలో విశ్వాసం ఉందని చెప్పుకునే ఈ ప్రభుత్వం ప్రజాప్రతినిధులైన శాసనసభ్యులు కోరుతున్న కోరికలను మన్నించవలసిన అవసరం ఉంది. నిన్న ఈ రోజున శాసనసభ్యులు వెల్లడించిన అభిప్రాయాలను అర్థం చేసుకుని వారి మన్ననలకు, ప్రజల మన్ననలకు పాత్రులయేట్లు ప్రవర్తించాలి కాని వెనుకటి మాదిరిగానే వట్టినోమే తిరుపతి. శ్రీశైలం, మద్రాసు తీసుకువెళ్ళి వోటింగ్ నాడే తెచ్చే వద్దతిన జిల్లా పరిషత్తు ఛైర్మన్ ఎన్నిక కావడం బ్లాక్ మని కలవారికి, లక్షలు అర్పు చేయగలిగిన వారికే ఉపయోగపడుతుంది. వారినే అక్కడ ఛైర్మన్‌లుగా చేసి వారిని తొత్తులుగా ఉపయోగించుకోవాలనే ప్రయత్నం మాత్రం ఎవరూ హర్షించరు. దీనిని పూర్తిగా రూపుమాపాలి. కమ్యూనిస్టు పార్టీ వారు కాని, కాంగ్రెసు పార్టీ వారు కాని ఇండిపెండెంట్లు కాని ప్రత్యక్ష ఎన్నికలు నడిపించాలని కోరినప్పుడు ఆందుకు దార్ఢ్యత ప్రభుత్వం తీసుకోవాలి. ఆ విధంగా చేస్తే తమ అమయాయులు రాలేరేమో అని భయం ఉంటే కనీసం గ్రామ పంచాయతీ సర్పంచులైనా పరిషత్తు ఛైర్మన్‌ను ఎన్నుకునే పద్ధతి ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. శాసనసభ్యులు చెప్పిన మాటలు అరణ్యరోదనం కాకుండా వారి మాటలకు విలువ ఉందనే వద్ధతిలో ప్రభుత్వం ప్రవర్తించాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker :—The House now stands adjourned till 8-30 a. m. tomorrow.

(The House then adjourned till half past eight of the clock on Wednesday, the 21st July 1976.)